ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888



పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -364 | పేజీలు - 8 | వెల - 03/- | గురువారం 23 ఏప్రిల్ 2026


## నేడు రెండు రాష్ట్రాల్లో పోలింగ్

**తమిళనాడు, బెంగాల్‌లో ఏర్పాట్లు పూర్తి**

**భద్రత కట్టుదిట్టం మే 4న ఫలితాలు**



**న్యూఢిల్లీ : ఏప్రిల్ 22 (రిపబ్లిక్ న్యూస్):** దేశంలో ఎంతో ఉత్కంఠను రేపుతున్న తమిళనాడు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు నేడు (గురువారం) జరగనున్నాయి. ఇందుకు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశారు. ప్రజలు ఓటు హక్కు ద్వారా వివిధ పార్టీల అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్ణయించనున్నారు. తమిళనాడులో మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు నేడు ఒకే దశలో ఎన్నికలు జరగనున్నాయి. **మిగతా 2లో...**



## తెరుచుకున్న కేదార్‌నాథ్ తలుపులు..

**ఆలయానికి పోటెత్తుతున్న భక్తులు**


**అందరి యాత్ర సుఖమయంగా సాగాలని ఆకాంక్షించిన మోదీ**

**ఏప్రిల్ 22 (రిపబ్లిక్ న్యూస్):** ఆధ్యాత్మిక ప్రపంచంలో నేడు ఒక పవిత్ర ఘట్టం ఆవిష్కృతమైంది. ఉత్తరాఖండ్‌లోని అత్యంత పవిత్రమైన శ్రీ కేదార్‌నాథ్ ధామం తలుపులు నేడు భక్తుల దర్శనార్థం తెరుచుకున్నాయి. **మిగతా 2లో...**

## పీపీపీ మెడికల్ కాలేజీలు..నెలలో

# పట్టాలెక్కాలి..





**ఫేజ్-1లో నాలుగు ప్రారంభించండి**

**హెల్త్ పాలసీని సిద్ధం చేయండి: చంద్రబాబు**

**అమరావతి, ఏప్రిల్ 22 (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో పీపీపీ విధానంలో నిర్మించ తలపెట్టిన మెడికల్ కాలేజీల పనులను నెల రోజుల్లో ప్రారంభించేలా ఆయా సంస్థలకు అప్పగించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వెలగపూడి సచివాలయంలో బుధవారం సంజీవని ప్రాజెక్టు, పాపులేషన్ మేనేజ్మెంట్‌పై ఆయన సమీక్షించారు. **మిగతా 2లో...**



## మాజీ సీఎం నాదెండ్ల
# కన్నుమూత..

**వృద్ధాప్య సమస్యలతో నాదెండ్ల భాస్కరరావు**

**హైదరాబాద్ కాంటినెంటల్ ఆసుపత్రిలో కన్నుమూత**

**నేడు పంజాగుట్ట శ్మశానవాటికలో అంత్యక్రియలు**

**1984లో నెల రోజుల పాటు సీఎంగా ఉన్న నాదెండ్ల**

**నాదెండ్ల వయసు 90 సంవత్సరాలు**

**హైదరాబాద్ ఏప్రిల్ 22 (రిపబ్లిక్ న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు కన్నుమూశారు. అనారోగ్య కారణాలు, వృద్ధాప్య సమస్యలతో హైదరాబాద్ లోని కాంటినెంటల్ ఆసుపత్రిలో గత నెల రోజులుగా చికిత్స పొందుతున్న నాదెండ్ల... కాసేపటి క్రితం తుదిశ్వాస విడిచారు. ఆయన వయసు 90 సంవత్సరాలు. నాదెండ్ల భాస్కరరావు కుమారుడే ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్. ఆయన అంత్యక్రియలను పంజాగుట్ట శ్మశానవాటికలో రేపు సాయంత్రం 4 గంటలకు **మిగతా 2లో...**



## సింగపూర్ హోం మంత్రితో ఏపీ మంత్రుల భేటీ..

**రెండో రోజు కొనసాగుతున్న ఏపీ మంత్రుల సింగపూర్ పర్యటన**

**సింగపూర్ హోం మంత్రి షణ్ముగంతో మంత్రుల భేటీ**

**పోలీసు వ్యవస్థ పనితీరును అడిగి తెలుసుకున్న మంత్రులు**

**అమరావతి, ఏప్రిల్ 22 (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ మంత్రుల బృందం సింగపూర్ పర్యటన రెండో రోజు అత్యంత కీలకమైన భేటీలతో కొనసాగుతోంది. రాష్ట్ర మంత్రులు నారాయణ, అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, బీసీ జనార్దన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్‌లు, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్ సింగపూర్ హోం మంత్రి కె.షణ్ముగంతో సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించారు.

సింగపూర్‌లో నేరాల శాతం తక్కువగా ఉండటానికి కారణమైన కఠిన చట్టాలు, పోలీసు వ్యవస్థ పనితీరును మంత్రులు అడిగి తెలుసుకున్నారు. మహిళల రక్షణ కోసం సింగపూర్ ఉపయోగిస్తున్న టెక్నాలజీ ఆధారిత నిఘా వ్యవస్థపై హోం**మిగతా 2లో...**

# ఎలాంటి చర్యలొద్దు



**కాళేశ్వరం కేసు.. కేసీఆర్, హరీశ్ రావులకు హైకోర్టులో భారీ ఊరట**



**విచారణ కమిషన్ చట్టంలోని నిబంధనలను ఘోష్ కమిషన్ పాటించలేదని కోర్టు స్పష్టీకరణ**

**కేసీఆర్, హరీశ్‌తో పాటు ఇద్దరు ఐఏఎస్‌లు దాఖలు చేసిన పిటిషన్లపై కోర్టు తీర్పు**

**హైదరాబాద్ ఏప్రిల్ 22 (రిపబ్లిక్ న్యూస్):** కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మిగతా 2లో...


## ప్రాసిక్యూషన్‌కు అనుమతించండి

**ధనుంజయ రెడ్డి, వాసుదేవ రెడ్డి ప్రాసిక్యూషన్‌కు అనుమతి కోరుతూ సిట్ లేఖలు**

**లిక్కర్ కేసులో ఏ2 వాసుదేవ రెడ్డి, ఏ31 ధనుంజయ రెడ్డి**

**వీరిని ప్రాసిక్యూట్ చేసేందుకు డీఓపీటీ, ఐఆర్‌టీఎస్ కు సిట్ లేఖలు**

**ప్రస్తుతం బెయిల్‌పై ఉన్న నిందితులు**



# ఖాళీ స్థలాలపై పన్ను రాయితీ

**ఏపీలో ఇళ్ల నిర్మాణదారులకు ఊరట..**

**వీఎల్‌టీపై 50 శాతం రాయితీ**

**నిర్మాణ అనుమతి నుంచి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ వరకు తగ్గింపు వర్తింపు**

**అక్రమ నిర్మాణాలకు ఈ పన్ను తగ్గింపు వర్తించదని స్పష్టీకరణ**




**అమరావతి, ఏప్రిల్ 22 (రిపబ్లిక్ న్యూస్):** ఏపీలో ఇళ్లు, భవనాలు నిర్మించుకోవాలనుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. నిర్మాణ సమయంలో ఖాళీ స్థలాలపై విధించే పన్ను (వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్-వీఎల్‌టీ)ను 50 శాతం తగ్గిస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నగరాలు

# కాల్పుల విరమణ పొడిగింపు!

**ఒప్పందం లేకపోతే బాంబుల మోత తప్పదు : ట్రంప్**

**మళ్లీ యుద్ధం మొదలైతే చమురు పరిశ్రమను దెబ్బతీస్తాం : ఐఆర్‌జిసి హెచ్చరిక- చర్చల కోసం పాక్ తిప్పలు**

**హార్ముజ్‌లో నౌకలను అడ్డుకున్న ఇరాన్ గార్డ్స్**



**వాషింగ్టన్, టెహ్రాన్ :** ఇరాన్‌తో కాల్పుల విరమణను నిరవధికంగా పొడిగిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. బుధవారంతో రెండు వారాల గడువు ముగుస్తున్న నేపథ్యంలో, మరో దఫా చర్చలు జరగాల్సి వున్న తరుణంలో మంగళవారం ఈ మేరకు ప్రకటన చేశారు. అయితే దీనిపై ఇరాన్ ఇంకా స్పందించాల్సి వుంది. **మిగతా 2లో...**

# భారత్ ఉగ్రవాదానికి ఎప్పటికీ తలవంచదు



**పహల్గామ్ ఉగ్రదాడి దేశం మొత్తాన్ని కలిచివేసింది: ప్రధాని నరేంద్రమోదీ**

**పహల్గామ్ ఉగ్రదాడికి ఏడాది -ఎక్స్ వేదికగా నివాళులర్పించిన ప్రధాని మోదీ**

**ప్రాణాలు కోల్పోయిన అమాయకులను ఎప్పటికీ మరిచిపోలేమన్న మోదీ**

**ఏప్రిల్ 22 (రిపబ్లిక్ న్యూస్):** పహల్గామ్ ఉగ్రదాడి దేశం మొత్తాన్ని కలిచివేసిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈ విషాదాన్ని, అలాగే ప్రాణాలు కోల్పోయిన వారిని ఎప్పటికీ మరిచిపోలేమని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి జరిగి నేటికి ఏడాది అయింది. ఈ నేపథ్యంలో దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఆయన నివాళులర్పించారు. **మిగతా 2లో...**

# ప్రాసిక్యూషన్‌కు అనుమతించండి

**ధనుంజయ రెడ్డి, వాసుదేవ రెడ్డి ప్రాసిక్యూషన్‌కు అనుమతి కోరుతూ సిట్ లేఖలు**

ఏపీ మద్యం కుంభకోణం కేసు విచారణ ఇప్పుడు మరో కీలక దశకు చేరుకుంది. గత ప్రభుత్వ హయాంలో చక్రం తిప్పిన ఇద్దరు కీలక అధికారులపై న్యాయ విచారణ జరిపేందుకు సిట్ వేగంగా అడుగులు వేస్తోంది. మద్యం కుంభకోణం కేసులో నిందితులుగా ఉన్న మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ రెడ్డి, ఐఆర్‌టీఎస్ అధికారి వాసుదేవ రెడ్డిలను ప్రాసిక్యూషన్ చేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సంబంధిత విభాగాలకు సిట్ అధికారులు లేఖలు రాశారు. అవినీతి నిరోధక చట్టంలోని వివిధ సెక్షన్ల కింద ప్రభుత్వ అధికారులపై న్యాయ విచారణ జరపాలంటే వారు పని చేసే విభాగాల నుంచి ముందస్తు అనుమతి అవసరం. ఈ నేపథ్యంలో ధనుంజయ రెడ్డి ప్రాసిక్యూషన్ కోసం డీఓపీటీకి, వాసుదేవ రెడ్డి కోసం ఐఆర్‌టీఎస్ కు సిట్ లేఖలు పంపింది. ఈ భారీ కుంభకోణంలో ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవ రెడ్డిని ఏ2 గా, అప్పటి సీఎంఓ కార్యదర్శి ధనుంజయ రెడ్డిని ఏ31 నిందితుడిగా సిట్ పేర్కొంది. గతంలోనే వీరిద్దరిని సిట్ అధికారులు అరెస్ట్ చేసి విచారించారు. ప్రస్తుతం వీరు బెయిల్‌పై బయట ఉన్నారు. ఇప్పుడు విచారణను వేగవంతం చేసే క్రమంలో ప్రాసిక్యూషన్ అనుమతి కోరడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# సింగపూర్ హోం మంత్రితో ఏపీ మంత్రుల భేటీ..

**మొదటిపేజీ తరువాయి**

మంత్రి వంగలపూడి అనిత ప్రత్యేక ఆసక్తిని కనపరిచారు. ఏపీలో కూడా ఇటువంటి అధునాతన వ్యవస్థలను ప్రవేశపెట్టే అవకాశాలను పరిశీలించారు. మరోవైపు, నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ లో మంత్రులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించారు. భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా పట్టణాల రూపకల్పన, భూమి వినియోగంలో పారదర్శకత, 'నేషన్ ఫస్ట్' సిద్ధాంతంతో పాలనలో బాధ్యతాయుతంగా ఎలా వ్యవహరించాలనే అంశాలపై నిపుణులు ప్రజెంటేషన్ ఇచ్చారు. నిన్న ప్రారంభమైన మంత్రుల సింగపూర్ పర్యటన... ఏడు రోజుల పాటు కొనసాగనుంది.

# భారత్ ఉగ్రవాదానికి ఎప్పటికీ తలవంచదు

**మొదటిపేజీ తరువాయి**

వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. గత సంవత్సరం ఇదే రోజున పహల్గామ్‌లో దారుణమైన ఉగ్రదాడి జరిగిందని, అమాయకులు ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. వారిని స్మరించుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ దాడిలో తమ వారిని కోల్పోయిన కుటుంబాలకు, బంధువులకు ప్రధాని సానుభూతి వ్యక్తం చేశారు. దుఃఖంలో, సంకల్పంలో దేశం మొత్తం ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు.

భారత్ ఉగ్రవాదానికి ఎప్పటికీ తలవంచదని స్పష్టం చేశారు. ఉగ్రవాదుల కుట్రలు ఎన్నటికీ సఫలం కావని పేర్కొన్నారు. కాగా, గత సంవత్సరం ఏప్రిల్ 22న పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. హిందువులను లక్ష్యంగా చేసుకుని జరిగిన దాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు.

# తెరుచుకున్న కేదార్‌నాథ్ తలుపులు..

**మొదటిపేజీ తరువాయి**

మంచు కొండల నడుమ కొలువైన కేదార్‌నాథ్ ఆలయం నేడు ఉదయం 8 గంటలకు వైభవంగా తెరుచుకుంది. వేద మంత్రోచ్ఛారణలు, మేళతాళాల మధ్య సుమారు 51 క్వింటాళ్ల పూలతో అందంగా అలంకరించిన ఈ పుణ్యక్షేత్రం భక్తులకు స్వాగతం పలికింది. స్వామి వారి సందర్శనార్థ ఆలయానికి భక్తులు పోటెత్తుతున్నారు. మరోవైపు, రేపు విష్ణుమూర్తి నివాసమైన బద్రీనాథ్ ఆలయ ద్వారాలు తెరుచుకోనున్నాయి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా భక్తులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఒక సందేశాన్ని ఇచ్చారు. చార్‌ధామ్ యాత్ర మన దేశ విశ్వాసానికి, ఐక్యతకు మరియు సుసంపన్నమైన సంప్రదాయాలకు దివ్య ఉత్సవం వంటిదని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి యాత్ర సుఖమయంగా సాగాలని, బాబా కేదార్ ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

# ఖాళీ స్థలాలపై పన్ను రాయితీ

**, మొదటిపేజీ తరువాయి**

పట్టణాలు, నగర పంచాయతీల పరిధిలో అనుమతి పొందిన అన్ని నిర్మాణాలకు ఈ తగ్గింపు వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో ఏటా ప్రజలపై పడే రూ.30 కోట్ల ఆర్థిక భారం తగ్గనుంది. ఇళు లేదా వాణిజ్య భవనాలు నిర్మించడానికి అన్ని రకాల అనుమతులు తీసుకున్నప్పటికీ, నిర్మాణ కాలంలో అధికారులు మళ్లీ ఖాళీ స్థలం పన్ను విధించడం ప్రజలకు భారంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రజలతో పాటు రియల్ ఎస్టేట్ వర్గాల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, ఈ పన్నును సగానికి తగ్గించాలని నిర్ణయించింది. తాజా ఉత్తర్వుల ప్రకారం భవన నిర్మాణానికి అనుమతి పొందిన రోజు నుంచి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ చేసే వరకు లేదా అనుమతి గడువు ముగిసే వరకు (వీటిలో ఏది ముందైతే అది) ఈ 50 శాతం పన్ను తగ్గింపు వర్తిస్తుంది. అయితే, ఎలాంటి అనుమతులు లేకుండా చేపట్టే అక్రమ నిర్మాణాలకు ఈ తగ్గింపు వర్తించదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

ఈ పన్ను తగ్గింపునకు సంబంధించిన చట్ట సవరణ బిల్లును ప్రభుత్వం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ఆమోదించింది. దానికి అనుగుణంగా ఇప్పుడు అధికారిక జీవోను విడుదల చేసింది. వాస్తవానికి వీఎల్‌టీ ద్వారా పట్టణ స్థానిక సంస్థలకు ఏటా సుమారు రూ.60 కోట్ల ఆదాయం సమకూరేది. తాజా తగ్గింపుతో ఈ ఆదాయం రూ.30 కోట్లకు పరిమితం కానుంది. గతంలో 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం కూడా ఈ పన్నును తగ్గించాలని నిర్ణయించి జీవో ఇచ్చినా, ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం దానిని అమలు చేయలేదు. ఇప్పుడు మళ్లీ అదే నిర్ణయాన్ని అమలు చేస్తుండటంతో నిర్మాణ రంగంలో ఉన్న వారికి, సొంత ఇల్లు కట్టుకోవాలనుకునే వారికి భారీ ప్రయోజనం చేకూరనుంది.

# నేడు రెండు రాష్ట్రాల్లో పోలింగ్

**మొదటిపేజీ తరువాయి**

పశ్చిమ బెంగాల్‌లో మొత్తం 294 నియోజకవర్గాలకు గానూ రెండు దశల్లో ఎన్నికలు జరగనుండగా.. అందులో మొదటి దశలో భాగంగా 152 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. మిగతా 142 స్థానాలకు ఈనెల 29న పోలింగ్ జరగనున్నది. పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది. మే 4న తుది ఫలితాలు వెలువడనున్నాయి.

# ఆరుగురు ఐపీఎస్‌లకు పదోన్నతులు


**తెలంగాణలో ఆరుగురు ఐపీఎస్‌లకు డైరెక్టర్ జనరల్ హోదా**

**పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**డీజీగా పదోన్నతి పొందినవారిలో మహేశ్ భగవత్, స్వాతి లక్రా, సజ్జనార్**

**లా అండ్ ఆర్డర్ అదనపు డీజీగా ఉన్న మహేశ్ భగవత్**

**హైదరాబాద్ ఏప్రిల్ 22 (రిపబ్లిక్ న్యూస్):**




తెలంగాణలో ఆరుగురు సీనియర్ ఐఏఎస్ అధికారులకు డైరెక్టర్ జనరల్ (డీజీ)గా పదోన్నతులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పదోన్నతి పొందినవారిలో అదనపు డీజీలు మహేశ్ భగవత్, స్వాతి లక్రా, వీవీ శ్రీనివాసరావు, చారుసిన్హా, అనిల్ కుమార్, వీసీ సజ్జనార్ ఉన్నారు.

మహేశ్ భాగవత్ ప్రస్తుతం లా అండ్ ఆర్డర్ అదనపు డీజీగా ఉండగా, స్వాతి లక్రా స్పెషల్ ప్రొటక్షన్ ఫోర్స్ డీజీగా ఉన్నారు. వీవీ శ్రీనివాసరావు తెలంగాణ పోలీసు నియామక మండలి చైర్మన్‌గా ఉన్నారు. సీఐడీ, మహిళా భద్రతా విభాగం, ఏసీబీ ఏడీజీగా చారు సిన్హా విధులు నిర్వహిస్తున్నారు. అనిల్ కుమార్ గ్రేహౌండ్స్ ఏడీజీగా ఉండగా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా ప్రస్తుతం వీసీ సజ్జనార్ ఉన్నారు.

# మాజీ సీఎం నాదెండ్ల కన్నుమూత..

**మొదటిపేజీ తరువాయి**

నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. నాదెండ్ల మృతి పట్ల ఇరు తెలుగు రాష్ట్రాల రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. 1935 జూన్ 23న గుంటూరు జిల్లాలో నాదెండ్ల భాస్కరరావు జన్మించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన ఆయన... 1978లో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1982లో ఎన్టీఆర్ టీడీపీ స్థాపించిన సమయంలో ఆ పార్టీలో చేరారు. 1984లో చికిత్స కోసం ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అమెరికా వెళ్లిన సమయంలో... కొంత మంది ఎమ్మెల్యేల మద్దతులో నాదెండ్ల సీఎం అయ్యారు. నెల రోజుల పాటు సీఎంగా ఉన్న నాదెండ్ల... ఆ తర్వాత మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో సీఎం పదవికి రాజీనామా చేశారు. ఆ తర్వాత మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

1989లో తెనాలి నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. 1994 ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. 1998లో ఖమ్మం నుంచి ఎంపీగా పోటీ చేసి గెలుపొందారు. ఆ తర్వాత నుంచి రాజకీయాలకు దూరంగా ఉన్నారు. మర్రి చెన్నారెడ్డి, అంజయ్య, ఎన్టీఆర్ హయాంలో నాదెండ్ల మంత్రిగా బాధ్యతలను నిర్వర్తించారు.



### టీడీపీకి కర్త, కర్మ, క్రియ

ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాల్లో నాదెండ్ల భాస్కర్ రావు గురించి పెద్దచరిత్రే ఉంది. అన్నఎన్టీఆర్ తెలుగు దేశం పార్టీ పెట్టడానికి కర్త, కర్మ,క్రియగా వ్యవహరించారు. అంతేకాదు తెలుగు దేశం పార్టీ పెట్టినకొత్తలో ఎన్టీఆర్ తర్వాత నెంబర్ టూ స్థానం ఈయనదే. ఇక

1984లో ఎన్టీఆర్ గుండె బైపాస్ సర్జరీ కోసం అమెరికా వెళ్లినపుడుపార్టీని చీల్చి ముఖ్యమంత్రిఅయ్యారు. ముందుగా కాంగ్రెస్ పార్టీఅండగా నిలుస్తుందనే హామీతో సీఎం పీఠం ఎక్కారు. ఆ తర్వాతఎన్టీఆర్ ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం.. ఆపై కాంగ్రెస్ పార్టీ తన మద్దతు ఉపసంహారించుకోవడంతో నాదెండ్ల భాస్కర్ రావుముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఉమ్మడిరాష్ట్రంలో అతి తక్కువ కాలం ముఖ్యమంత్రిగా 1984 ఆగష్టు 16నుంచి సెప్టెంబర్ 16 వరకు ఈ పదవిలో కొనసాగారు.

### తిరిగి కాంగ్రెస్ గూటికి..

ఇక కాంగ్రెస్ పార్టీతో రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టిన ఈయన ఆతర్వాత ఎన్టీఆర్ స్థాపించిన తెలుగు దేశం పార్టీలో కీలకంగా వ్యవహరించారు. అన్న ఎన్టీఆర్ కి వెన్నుపోటు ఎపిసోడ్ తర్వాత తిరిగికాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. చివర్లో మాత్రం భారతీయ జనతా పార్టీలో చేరినా.. పెద్దగా యాక్టివ్ గా లేరు. ఈయన కుమారుడునాదెండ్ల మనోహర్ ఏపీ మంత్రిగా ఉన్నారు. అంతేకాదు ఉమ్మడిఆంధ్ర ప్రదేశ్ లో డిప్యూటీ స్పీకర్ గా.. స్పీకర్ గా పనిచేశారు..

### స్వస్థలం గుంటూరు

నాదెండ్ల భాస్కర్ రావు అప్పటి మద్రాస్ ప్రెసిడెన్సీలో భాగంగా ఉన్నఆంధ్ర ప్రదేశ్ లోని గుంటూరులో 23 జూన్ 1935లో జన్మించారు. ఆంధ్ర ప్రదేశ్ 11వ ముఖ్యమంత్రిగా అతి తక్కువ కాలం పనిచేశారు. అంతేకాదు ఈయన తెనాలి నుంచి శాసనసభ్యుడిగా పలుమార్లుఎన్నికయ్యారు. అంతేకాదు 1978లో చెన్నారెడ్డి ప్రభుత్వంలోమంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాకా..ఆయన క్యాబినేట్ లో ఫైనాన్స్ మినిస్టర్ గా పనిచేశారు. ఈయనఉస్మానియా యూనివర్సిటీ నుంచి 'లా' పూర్తి చేశారు. 1998లో 12వ లోక్ సభకు ఖమ్మం నుంచి ఎన్నికయ్యారు. ఆ తర్వాత రాజకీయంగా అంతగా యాక్టివ్ గా లేకపోయినా.. ఆ మధ్య విడుదైలనఎన్టీఆర్ బయోపిక్ లో తన పాత్రను తప్పుగా చూపించారని కోర్టులోకేసు ఫైల్ చేసి మరోసారి వార్తల్లో వ్యక్తిగా నిలిచారు.

### మనోహర్‌కు ఫోనులో బాబు పరామర్శ

మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు మృతి పట్ల సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. భాస్కరరావు తనయుడు, మంత్రి నాదెండ్ల మనోహ ర్‌కు ఫోన్ చేసి పరామర్శించారు. కుటుంబ సభ్యు లకు తన సానుభూతి తెలిపిన చంద్రబాబు, భాస్క రరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మంత్రి లోకేశ్ కూడా నాదెండ్ల భాస్కరరావు మృతికి సంతాపం తెలియజేశారు.

### డిప్యూటీ సీఎం పవన్ సంతాపం

నాదెండ్ల భాస్కరరావు మృతిపట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంతాపం తెలిపారు. ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. కుమారుడు, సహచర మంత్రి మనోహర్ పితృ వియోగం బాధ నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# పీపీపీ మెడికల్ కాలేజీలు..నెలలో పట్టాలెక్కాలి..

**మొదటిపేజీ తరువాయి**

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పీపీపీ విధానంలో ఫేజ్-1లోని మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, ఆదోని మెడికల్ కాలేజీల పనులు ప్రారంభించాలని చెప్పారు. ఫేజ్-2లో అమలాపురం, బాపట్ల, పెనుకొండ, నర్సీపట్నం, పాలకొల్లు, పార్వతీపురం మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఏడు పిల్లర్లతో ఏపీ స్టేట్ హెల్త్ ఇన్‌ఫ్వెస్ట్‌మెంట్ పాలసీ 2026-31ని త్వరలోనే తీసుకురావాలని నిర్దేశించారు. అమరావతి-వీఈఆర్‌లో మెడిసిటీలు ఏర్పాటు చేయాలన్నారు. అమరావతిలో నేచురోపతి కేంద్రం నెలకొల్పేలా ఆయుష్ శాఖకు లేఖ రాయాలని సూచించారు. ప్రజలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేలా ప్రివెంటివ్ హెల్త్ విధానం, సిటిజెన్ హెల్త్ స్క్రీనింగ్‌పై దృష్టిపెట్టాలని ఆదేశించారు. ఇందుకోసం పబ్లిక్ హెల్త్ డేటాను వినియోగించుకోవాలన్నారు. సంజీవని ప్రాజెక్టును వేగంగా అమలు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఎనీమియా, డయాబెటిస్ వంటి వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. జనాభా నియంత్రణ నుంచి జనాభా సంరక్షణ దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని సీఎం చెప్పారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 2.1 నుంచి 1.5కి తగ్గిందని, అత్యధికంగా కడప జిల్లాలో 1.99 ఫెర్టిలిటీ రేట్ ఉంటే, అత్యల్పంగా 1.32 విశాఖలో నమోదైందని అధికారులు తెలిపారు. ఫెర్టిలిటీ రేటు 2.1 లక్ష్యంగా ముందుకు వెళ్లాలని సీఎం చెప్పారు. మన దేశ కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందని, దీనిని కాపాడేకునేందుకు మైక్రో ఫ్యామిలీ సంస్కృతి విస్తరించకుండా చూడాలన్నారు. ఉమ్మడి పెద్ద కుటుంబాలకు అధిక ప్రోత్సాహకాలపై ప్రణాళిక రూపొందించాలని సూచించారు. జనాభా నిర్వహణ అంశాన్ని కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని చెప్పారు. సమతుల ఆహారం తీసుకోకపోవడం వల్ల ఎక్కువ మంది అనారోగ్యం పాలవుతున్నారని.. పోషకాహారం, ప్రివెంటివ్ హెల్త్‌పై దృష్టి పెట్టేలా చూడాలన్నారు. ఆయుర్వేద, నేచురోపతి చికిత్సా విధానాలను కూడా ప్రోత్సహించాలని సూచించారు. ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేలా, ఆస్పత్రులకు వచ్చిన రోగులకు వారి రికార్డుల ఆధారంగా డైట్, పోషకాహారం అందించాలని చెప్పారు.

# ఎలాంటి చర్యలొద్దు

**మొదటిపేజీ తరువాయి**

ఈ నివేదిక ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి టి. హరీశ్ రావుతో పాటు మరో ఇద్దరిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. విచారణ కమిషన్ చట్టం కింద నిర్దేశించిన సరైన ప్రక్రియను ఘోష్ కమిషన్ పాటించలేదని కోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, హరీశ్ రావు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, మాజీ సీఎస్ ఎస్.కె. జోషి, ప్రస్తుత ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్ వేర్వేరుగా రిట్ పిటిషన్లు దాఖలు చేశారు. విచారణ కమిషన్ చట్టంలోని సెక్షన్ 8బీ, 8సీ కింద తమకు తప్పనిసరిగా నోటీసులు జారీ చేయలేదని, తమ వాదనలు వినకుండానే కమిషన్ నివేదిక రూపొందించిందని పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదించారు. ఈ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం, విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసే అధికారం ప్రభుత్వానికి ఉందని స్పష్టం చేస్తూనే, ప్రస్తుత నివేదిక ఆధారంగా పిటిషనర్లపై చర్యలు తీసుకోవడానికి వీల్లేదని స్పష్టం చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2016లో ప్రారంభమైన కాళేశ్వరం ప్రాజెక్టు, ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ దశల ఎత్తిపోతల పథకంగా గుర్తింపు పొందింది. ఈ ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం 2024 మార్చిలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలో కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ తన నివేదికను 2025 జులై 31న ప్రభుత్వానికి సమర్పించింది. ప్రాజెక్టులో జరిగిన అవకతవకలకు కేసీఆర్, హరీశ్ రావు సహా అధికారులను బాధ్యులను చేస్తూ నివేదికలో పేర్కొంది. పిటిషనర్ల తరపున సుప్రీంకోర్టు సీనియర్ కౌన్సిల్ దామా శేషాద్రి నాయుడు వాదనలు వినిపించగా, ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ ఎ. సుదర్శన్ రెడ్డి, కమిషన్ తరపున సీనియర్ కౌన్సిల్ ఎస్. నిరంజన్ రెడ్డి వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా నలుగురు పిటిషనర్లపై ఎలాంటి బలవంతపు చర్యలు ప్రారంభించవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# కాల్పుల విరమణ పొడిగింపు!

**మొదటిపేజీ తరువాయి**

ఇక మరోవైపు, ఒప్పందం కుదరకపోతే మళ్ళీ పోరు తప్పదని ఉభయ పక్షాలు హెచ్చరించాయి. గడువులోగా ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌పై బాంబుల మోత తప్పదని ట్రంప్ పేర్కొనగా, అమెరికా గనుక మళ్ళీ యుద్ధం మొదలెడితే పశ్చిమాసియా చమురు పరిశ్రమను నాశనం చేస్తామని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) సీనియర్ కమాండర్ ఒకరు హెచ్చరించారు. ఇరాన్‌పై దాడికోసం తమ భూభాగాలను అమెరికా ఉపయోగించుకునేందుకు దక్షిణాది పొరుగుదేశాలు శత్రువును అనుమతిస్తే ఇక వారు చమురు ఉత్పత్తికి బై బై చెప్పుకోవాల్సిందేనని ఆ కమాండర్ హెచ్చరించారు.

ఇదిలా వుండగా, రెండో దఫా చర్చల కోసం అమెరికా, ఇరాన్‌లను ఒక చోటకు చేర్చేందుకు పాకిస్తాన్ తిప్పలు పడుతోంది. ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో సహా నేతలందరూ ముమ్మరంగా కృషి చేస్తున్నారు. ట్రంప్ కాల్పుల విరమణ ప్రకటించగానే పాక్ అభ్యర్ధనను మన్నించినందుకు షరీఫ్ కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ ప్రకటనతో దౌత్య ప్రయత్నాలు కొనసాగుతాయని వ్యాఖ్యానించారు. ఇలా చర్చల కోసం పాక్ అంతా సన్నద్ధం చేసుకుంటుండగా, చర్చల్లో పాల్గొనాలా వద్దా అనే విషయమై ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఇరాన్ పేర్కొంది. అమెరికా అనామోదయోగ్యమైన చర్యల కారణంగా చర్చలపై తాము తుది నిర్ణయం తీసుకోలేదని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘై ప్రభుత్వ టివితో చెప్పారు. దీంతో అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ నేతృత్వంలో ప్రతినిధి బృందం జరపాల్సిన ఇస్లామాబాద్ పర్యటనను వైట్‌హౌస్ నిలువరించింది.

### హోర్ముజ్‌ను దాటేందుకు యత్నం ఇరాన్ అధీనంలోకి రెండు నౌకలు మూడో దానిపై కాల్పులు

ఆంక్షలు కొనసాగుతున్నా హోర్ముజ్‌ను దాటేందుకు ప్రయత్నించిన మూడు కంటెయినర్ నౌకలను ఇరాన్ బలగాలు లక్ష్యంగా చేసుకున్నాయి. వాటిల్లో రెండు నౌకలను తమ అధీనంలోకి తెచ్చుకున్నామని, మూడో దానిపై కాల్పులు జరిపామని ఇరాన్ గార్డులు ప్రకటించారు. ఒమన్ తీర ప్రాంతంలోని కంటెయినర్‌పై ఇరాన్ గన్‌బోట్లు బుధవారం కాల్పులు జరిపిన విషయాన్ని బ్రిటీష్ మారిటైమ్ సెక్యూరిటీ సంస్థ కూడా పేర్కొంది. ఇరాన్ తీరానికి సమీపంలో వున్న నౌకపై కూడా కాల్పులు జరిగాయని తెలిపింది.

విడిగా జరిగిన మరో సంఘటనలో హోర్ముజ్‌ను దాటేందుకు ప్రయత్నించిన రెండు నౌకలను ఇరాన్ తీర ప్రాంత జలాల్లోకి మళ్ళాల్సిందిగా ఆదేశించినట్లు ఐఆర్‌జిసి తెలిపింది. వాటిల్లో ఒకటి లైబేరియా పతాకంతో వున్న నౌక గుజరాత్‌లోని ముండా పోర్ట్‌కు వెళ్ళాల్సి వుందని పేర్కొంది.

### ఆహార సరఫరాపై ఎలాంటి ప్రభావం లేదు

తమ ఓడరేవుల నుండి నౌకల రాకపోకలపై అమెరికా దిగ్బంధనాన్ని అమలు చేస్తున్నా దాని ప్రభావం ఆహార సరఫరాపై లేదని ఇరాన్ వ్యవసాయ మంత్రి ఘోలామ్రెజా నూరి చెప్పారు. తమ ప్రజలకు మౌలిక సరుకులు అన్నీ అందుబాటులో వున్నాయని, ఇందుకు పటిష్టంగా వున్న దేశీయ ఉత్పత్తి, ప్రత్యామ్నాయ దిగుమతి మార్గాలు కారణమని పేర్కొన్నారు. 85శాతం వ్యవసాయ ఉత్పత్తులన్నీ దేశీయంగానే తయారవుతాయని అందువల్లే దేశ ఆహార భద్రత భద్రంగా వుందని అన్నారు.

### ఇజ్రాయిల్-లెబనాన్ చర్చలు


ఇజ్రాయిల్, లెబనాన్ మధ్య చర్చలు పునరుద్ధరించబడాల్సి వుందని హిజ్బుల్లా పేర్కొంది. గత శుక్రవారం పదిరోజుల కాల్పుల విరమణ అమల్లోకి వచ్చినప్పటి నుండి ఇజ్రాయిల్ తరచుగా దారుణమైన ఉల్లంఘనలకు పాల్పడుతోందని హిజ్బుల్లా విమర్శించింది. ఈ ఉల్లంఘనల్లో పౌరులపై కూడా దాడులు జరుగుతున్నాయని పేర్కొంది. గ్రామాలకు గ్రామాలు నేలమట్టమవుతున్నాయని విమర్శించింది. తాము కూడా మొదటిసారిగా ఇజ్రాయిల్ బలగాలపై రాకెట్లు, డ్రోన్లు ప్రయోగించామని తెలిపింది.

# కుంకనూరు వీఆర్వో కోసం రైతుల ఎదురుచూపు

## కుంకనూరుకు శాశ్వత వీఆర్వో అవసరం -ఇన్‌చార్జి వీఆర్వో అందుబాటులో లేక రైతులకు తీవ్ర ఇబ్బందులు

**దేవనకొండ ఏప్రిల్ 22 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-** కుంకనూరు గ్రామంలో వీఆర్వో పోస్టు ఖాళీగా ఉండటం వల్ల గ్రామ ప్రజలు, ముఖ్యంగా రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. శాశ్వత వీఆర్వో లేకపోవడంతో రెవెన్యూ సేవలు సక్రమంగా అందడం లేదు.ఇన్‌చార్జి వీఆర్వో బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ గ్రామానికి అందుబాటులో లేకపోవడం రైతులను మరింత ఇబ్బందులకు గురిచేస్తోంది. భూములకు సంబంధించిన పహాణీలు, ఆదాయ ధృవపత్రాలు, పాస్‌బుక్ నమోదు వంటి పనులు ఆలస్యమవుతున్నాయి.చిన్న చిన్న పనుల కోసం కూడా రైతులు పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది.దీనివల్ల సమయం, డబ్బు రెండూ వృథా అవుతున్నాయని రైతులువాపోతున్నారు.ప్రస్తుతం ఇన్‌చార్జి వీఆర్వో పలు గ్రామాల బాధ్యతలు నిర్వహించడంతో కుంకనూరుకు తగినంత సమయంకేటాయించలేకపోతున్నారు. దీనివల్ల గ్రామంలో రెవెన్యూవ్యవహారాలునిలిచిపోతున్నాయి.పంట కాలంలో అవసరమైన పత్రాలు సమయానికి అందక రైతులు ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారు.ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన ధృవపత్రాలు అందక చాలామంది రైతులు లబ్ధి పొందలేకపోతున్నారు. ఇది గ్రామంలో అసంతృప్తిని పెంచుతోంది.పలు




సందర్భాల్లో రైతులు కార్యాలయాలకు వెళ్లినా అధికారులు అందుబాటులో లేక నిరాశతో తిరిగి వస్తున్నారు.ఈ సమస్యపై రైతులు పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు.అయితే ఇప్పటివరకు సమస్యకు శాశ్వత పరిష్కారం కనిపించకపోవడం ఆందోళన కలిగిస్తోంది.గ్రామ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. స్థానిక నాయకులు కూడా ఈ అంశంపై స్పందిస్తూ రైతుల ఇబ్బందులనువివరించారు.గ్రామ అభివృద్ధి కోసం రెవెన్యూ వ్యవస్థ బలోపేతం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు.శాశ్వత వీఆర్వో నియామకం ద్వారా మాత్రమే సమస్యకు పూర్తి పరిష్కారం లభిస్తుందని వారు పేర్కొన్నారు.రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు. ఇన్‌చార్జి విధానం కొనసాగితే ఇలాంటి ఇబ్బందులు మరింత పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి కుంకనూరుకు ప్రత్యేకంగా వీఆర్వోను నియమించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.గ్రామంలో రెవెన్యూ సేవలు సజావుగా కొనసాగాలంటే శాశ్వత అధికారుల నియామకం అత్యవసరం.లేకపోతే రైతుల సమస్యలు మరింత క్లిష్టంగా మారే అవకాశం ఉంది అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కుంకనూరు గ్రామంలో వీఆర్వో సమస్య త్వరగా పరిష్కారమవుతుందని రైతులుఆశిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శాశ్వత వీఆర్వోను నియమిస్తే గ్రామంలో పరిస్థితులు మెరుగుపడతాయని భావిస్తున్నారు.రైతులసమస్యలను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ ఫీజుల దోపిడిని తక్షణమే అరికట్టాలి

## ఎస్ఎఫ్ఐ ఆళ్లగడ్డ మండల్ కార్యదర్శిలతీఫ్



**నంద్యాల, ఏప్రిల్ 22, (రిపబ్లిక్ న్యూస్):** ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల పేరుతో కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలలు విద్యార్థులను బహిరంగంగా దోచుకుంటున్నాయని బుధవారం ఎస్ఎఫ్ఐ ఆళ్లగడ్డ మండల్ కార్యదర్శి లతీఫ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన నమోదు ఫీజు 600, ప్రతి సబ్జెక్టుకు ?160 మాత్రమే ఉండగా, వాటిని పక్కన పెట్టి అధిక మొత్తాలు వసూలు చేయడం పూర్తిగా అక్రమమని స్పష్టం చేశారు. ఈ అక్రమాలను అరికట్టడంలో నంద్యాల జిల్లా ఆర్ ఐ ఓ పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఇప్పటి వరకు ఫీజుల విషయంలో ఆర్ఐఓ ఎటువంటి పత్రికా ప్రకటన కూడా ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలకు తలగ్గి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అదనంగా, వసూలు చేసిన ఫీజులకు సంబంధించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఎటువంటి రసీదులు కూడా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఇది పూర్తిగా అక్రమమని, వెంటనే ప్రత్యేక తనిఖీలు చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అదనంగా వసూలు చేసిన మొత్తాన్ని విద్యార్థులకు తిరిగి చెల్లింపజేయాలని డిమాండ్ చేశారు.

# పోషణ పక్షోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

**పిల్లల భవిష్యత్తుకు ఉమ్మడి కుటుంబాలే బలమైన పునాది**

**మొదటి 1000 రోజులు అత్యంత కీలకం**

**- తల్లిదండ్రులకు అవగాహన అవసరం**

**ఫోన్లు, టీవీల అతివాడకం పిల్లల అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం**

**కథల ద్వారా పిల్లల్లో నైతిక విలువల పెంపకం అవసరం**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 22 (రిపబ్లిక్ న్యూస్):** పోషణ పక్షోత్సవాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజల్లో ఆరోగ్యం మరియు పోషకాహారంపై విస్తృతమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం నంద్యాల పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వెనుకనున్న నివర్తి భవన్‌లో నిర్వహించిన పోషణ పక్షోత్సవాల కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, సమాజంలో మారుతున్న కుటుంబ వ్యవస్థ, పిల్లల పెంపక విధానాలు మరియు ఆధునిక జీవనశైలితో ఏర్పడుతున్న సమస్యలపై పోషణ పక్షోత్సవాల ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. గతంలో పెద్ద సంఖ్యలో ఉన్న ఉమ్మడి కుటుంబాలు ప్రస్తుతం తగ్గిపోవడం, వాటి స్థానంలో చిన్న కుటుంబాలు (న్యూక్లియర్ ఫ్యామిలీస్) పెరగడం వల్ల పిల్లల సంరక్షణలో లోటుపాట్లు ఏర్పడుతున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు ఇద్దరూ ఉద్యోగస్తులు కావడం



వల్ల పిల్లలను డే కేర్ కేంద్రాలు లేదా ఇతరుల వద్ద ఉంచాల్సిన పరిస్థితులు వస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. పిల్లల అభివృద్ధిలో తొలి 1000 రోజులు అత్యంత కీలకమని స్పష్టం చేస్తూ, గర్భధారణ దశ నుంచి పుట్టిన తరువాత రెండున్నర సంవత్సరాల వరకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దశలో తల్లి పాలివ్వడం, ప్రేమతో పెంచడం, పాటలు పాడడం వంటి చర్యలు పిల్లల మానసిక మరియు నరాల అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని వివరించారు.



అదేవిధంగా, చిన్నపిల్లలకు ఫోన్లు, టీవీలు అధికంగా ఇవ్వడం వల్ల కంటి సమస్యలు, మాట్లాడే లోపాలు, సామాజిక దూరం, హైపర్ యాక్టివిటీ వంటి సమస్యలు తలెత్తుతున్నాయని హెచ్చరించారు. పిల్లలతో ప్రత్యక్షంగా గడపడం, వారితో సంభాషించడం అత్యంత అవసరమని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలలో మంచి విలువలు పెంపొందించేందుకు కథల ద్వారా బోధన ఎంతో ఉపయోగకరమని పేర్కొంటూ, "సిండ్రెల్లా" కథను ఉదాహరణగా వివరించారు. ఈ కథ ద్వారా దయ, సహనం, మంచితనం వంటి గుణాలను పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా చేయవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా పిల్లల పెంపకంలో తాతయ్యలు, అమ్మమ్మల పాత్ర అత్యంత ముఖ్యమని గుర్తుచేస్తూ, కుటుంబ సభ్యులందరూ కలిసి పిల్లల భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అలాగే, తల్లిదండ్రులు సరైన ఆహారపు అలవాట్లు, ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన, విలువలతో కూడిన భవిష్యత్ తరాన్ని తీర్చిదిద్దేందుకు కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు

# 7 రోజుల పర్యటనకు వచ్చిన ఏపీ మంత్రులకు

## సింగపూర్‌లో ఘన స్వాగతం పలికిన వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు



**పాములపాడు ఏప్రిల్-22 రిపబ్లిక్ న్యూస్:-** నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజవర్గం, పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత & తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు సింగపూర్ దేశానికి 7 రోజుల పర్యటన కొరకు విచ్చేసిన ఏపీ మంత్రివర్యులకు మా తెలుగు అసోసియేషన్ తరపున హృదయపూర్వక మరియు ఘన స్వాగతం పలకడం జరిగింది.ఈ సందర్భంగా సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు & అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు ప్రత్యేక శిక్షణ కొరకు సింగపూర్ కు వచ్చిన కింజారపు.అచ్చెన్నాయుడు (వ్యవసాయం, పశుసంవర్ధక, పాల అభివృద్ధి మరియు మత్స్యశాఖల మంత్రి), పొంగూరు.నారాయణ(మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖల మంత్రి), వంగలపూడి.అనిత(గృహ వ్యవహారాలు మరియు విపత్తు నిర్వహణ ల శాఖ మంత్రి), సత్య కుమార్ యాదవ్(ఆరోగ్యం, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి),అనగాని సత్య ప్రసాద్ (రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్ మరియు స్టాంపుల శాఖల మంత్రి), బి.సి.జనార్ధన్ రెడ్డి(రాష్ట్ర రోడ్లు & భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖల మంత్రి), మంత్రివర్యులను కలుసుకుని అందరికీ పుష్పగుచ్చాలు చేతికి అందించి ఘనంగా ఆత్మీయ స్వాగతం పలకడం జరిగింది. వారి యోగక్షేమాల గురించి, కుశల ప్రశ్నలు అడిగి తెలుసుకోవడం చాలా ఆనందంగా ఉందనీ అన్నారు.

# రీసర్వే పనులు వేగవంతం చేయాలి

**: కలెక్టర్ రాజకుమారి ఆదేశాలు**

**మార్చి 2027 నాటికి పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ పూర్తి లక్ష్యం**

**ఫేజ్1 నుంచి ఫేజ్5 వరకు పనుల్లో ఆలస్యం**

**గ్రౌండ్ ట్రూతెనింగ్ ఖచ్చితత్వంపై కలెక్టర్ దృష్టి**

**భూ సమస్యల పరిష్కారానికి సమగ్ర కార్యాచరణ**

**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 22 రిపబ్లిక్ న్యూస్** జిల్లాలో కొనసాగుతున్న భూ రీసర్వే పనులను నిర్ణీత గడువులోపు సమర్థవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సర్వే శాఖ అధికారులను ఆదేశించారు. రీసర్వేకు సంబంధించిన ఫేజ్1 నుండి ఫేజ్5 వరకు ఉన్న అన్ని దశలను వేగవంతం చేసి, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆమె ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఆర్డీఓలు, తహశీల్దార్లు, విఆర్ఓలు, విలేజ్ సర్వేయర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్



సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్వే ఎడి శ్రీరామ్ మోహన్‌తో పాటు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నదని తెలిపారు. భూసంబంధిత వివాదాలు, అడ్డంకులు తక్షణమే పరిష్కరించే విధంగా అన్ని స్థాయిలలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రౌండ్ ట్రూతెనింగ్ ప్రక్రియను అత్యంత ఖచ్చితత్వంతో నిర్వహించాలని, ఫీల్డ్ స్థాయిలో వాస్తవ పరిస్థితులను సరిగ్గా నమోదు చేయడం ద్వారా రైతులకు న్యాయం జరిగేలా చూడాలని ఆమె పేర్కొన్నారు. పనుల ప్రగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, ఎక్కడైనా ఆలస్యం ఉంటే వెంటనే సరిదిద్దే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మార్చి 2027 నాటికి జిల్లాలోని ప్రతి రైతుకు పట్టాదారు పాసు పుస్తకాలు అందజేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం కట్టుబడి ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ లక్ష్య సాధనకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి, నిర్దేశిత కాలపట్టికలో పనులు పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. అనంతరం ఆత్మకూరు డివిజన్‌లోని వెలుగోడు మండలం, డోన్ డివిజన్‌లోని ప్యాపిలి మండలం, బనగానపల్లె డివిజన్‌లోని సంజామల మండలం, నంద్యాల డివిజన్‌లోని ఆళ్లగడ్డ మండలాల్లో రీసర్వే పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ప్రతి మండలంలో పనుల స్థితిగతులను విశ్లేషించి, అవసరమైన సూచనలు జారీ చేశారు. రీసర్వే ప్రక్రియలో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# నూతన కమిషనర్‌గా చల్లా ఓబులేసు బాధ్యతలు స్వీకరణ

**అధికారులు, సిబ్బంది సమక్షంలో దస్త్రాలపై సంతకాలు -నగర అభివృద్ధికి కట్టుబాటు**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 22)**నగరపాలక సంస్థ నూతన కమిషనర్‌గా చల్లా ఓబులేసు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వెంకటరమణ కాలనీలోని నగరపాలక కార్యాలయంలో రాత్రి సమయంలో దస్త్రాలపై సంతకాలు చేసి అధికారికంగా బాధ్యతలను చేపట్టారు.ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టర్లు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కమిషనర్ మాట్లాడుతూ, అందరి సహకారంతో నగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.తరువాత విభాగాధిపతులతో సమావేశం నిర్వహించి, ప్రస్తుత పనితీరు, ప్రాధాన్యతలపై చర్చించారు. నగర అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఎస్ కే సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

**చిప్పగిరి, ఏప్రిల్, 22,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి అగ్రికల్చర్ ఆఫీసు నందు బుధవారం వ్యవసాయ అధికారి శ్రీరామ్ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆర్ ఎస్ కే సిబ్బందికి ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఏ డి ఏ చెంగల్ రాయుడు ప్రకృతి వ్యవసాయ ఎంటి రేవన్న పాల్గొన్నారు, ఏడిఏ మాట్లాడుతూ వ్యవసాయ సిబ్బంది రైతులకు పిఎండిఎస్ ప్రకృతి వ్యవసాయ విధానాలపై మల్టిపుల్ క్రాసింగ్ అంతర్ పంటలు వేసే విధంగా రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులను ఎక్కువగా వాడే విధంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు, వ్యవసాయ అధికారి శ్రీరామ్ ప్రవీణ్ మాట్లాడుతూ రైతులందరూ రైతు రిజిస్ట్రేషన్ నెంబర్



తప్పనిసరిగా కలిగి ఉండాలని లేని యెడల పథకాలు ఏవి రావని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏఈఓ రమాదేవి,



ఆర్ ఎస్ కే సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు, పాల్గొన్నారు.

# వేంపెంట గ్రామ సమీపంలో రెండు బైకులు ఢీ - ఒకరు మృతి



**పాములపాడు ఏప్రిల్ 22 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండల పరిధిలోని, వేంపెంట గ్రామ సమీపంలో గుండలవాగు వంతెనపై రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో సయ్యద్ మీర్(46) అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. బుధవారం వెలుగోడు ద్వారాకనగర్ కు చెందిన సయ్యద్ మీర్ బైక్ పై ఆత్మకూరు నుంచి వస్తుండగా మెతూకూరు నుంచి వెలుగోడు మీదుగా స్వగ్రామానికి భానుముక్కల కు బైక్ పై వెళ్తున్న దూదేకుల జాకీర్ లు మార్గమధ్యలో వేంపెంట గుండలవాగు వంతెనపై రెండు బైకులు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాద సంఘటనలో వెలుగోడుకు చెందిన సయ్యద్ మీర్ అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సమాచారం అందుకున్న పాములపాడు ఎస్ఐ- పి.తిరుపాలు సంఘటన స్థలానికి చేరుకొని, పరిశీలించి, ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ- పి.తిరుపాలు తెలిపారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతునికి భార్య సయ్యద్.రమిజాబి తో పాటు కూతురు, కుమారుడు ఉన్నారు.

## గూళ్యం లో పర్యటించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 22,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
హాలహర్వి మండలం గూళ్యం గ్రామంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు పర్యటించారు.. గ్రామంలోని గాది లింగేశ్వర స్వామి, బీరప్ప స్వామి ఆలయలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.. అనంతరం గ్రామ ప్రజలతో సమావేశమైన ఎంపీ, గ్రామ సమస్యల పై ఆరా తీశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యక చర్యలు చేపడుతుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, డైరెక్టర్లు రామకృష్ణ, ఉదయ్ కుమార్, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు..





## సర్వీస్ రోడ్డులోనే ఆర్టీసీ బస్సులు

# నడపండి మహాప్రభో

**- రంగాపురం ఎన్ హెచ్ 340 బి లో నిత్యం ప్రమాదాలు**

**- ఎన్ హెచ్ రోడ్డు ఎక్కాలంటే భయం భయం**

**- సర్వీస్ రోడ్డు లోనే బస్సులు నడపాలని గ్రామస్తుల విజ్ఞప్తి**





**బేతంచెర్ల ప్రతినిధి,ఏప్రిల్ 22,(ప్రజా పబ్లిక్ న్యూస్)**
బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం గ్రామం చీస 340 బి లో సర్వీస్ రోడ్డు లోనే బస్సులు నడపాలని గ్రామస్థులు బుధవారం విలేకరులకు తెలిపారు. వారు మాట్లాడుతూ.నేషనల్ హైవే రోడ్డు ను ప్రారంభించిన నాటి నుండి బస్సులు మెయిన్ రోడ్డు లోనే వెళ్తున్నాయి అని తద్వారా మేము చాలా ఇబ్బందులకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వాహనాలు మెయిన్ రోడ్ లో వెళ్తున్నాయని, ఆ వాహనాలు ఎక్కడానికి వెళ్తుండగా మాకు నిత్యము ప్రమాదాలు జరుగుతున్నాయని వారు వాపోయారు. గత ఆరు నెలల్లో ప్రమాదాలు జరిగి ముగ్గురు అక్కడికక్కడ మృతి చెందారని వారన్నారు. కాబట్టి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సర్వీస్ రోడ్డులోనే బస్సులు వెళ్లే లాగునా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.
డోన్ ఆర్టీసీ మేనేజర్ ను విజయ కిరణం దినపత్రిక విలేఖరి వివరణ కోరగా,
అందుకు స్పందించిన డోన్ ఆర్టీసీ మేనేజర్
బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామం లోని ఎన్ హెచ్ 340 రోడ్డు ను పరిశీలించి, మూడు రోజులలోపు సర్వీస్ రోడ్డు లోనే ఆర్టీసీ బస్సులు నడిపేలా, సత్వర చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు

## మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం- ఫేక్ ఫిర్యాదుల గుట్టు రట్టు

**సీనియర్ విద్యార్థుల అంతర్గత సమస్యలే కారణం**

**పోలీసులు విచారణలో నిజం వెలుగులోకి**

**తల్లిదండ్రులు భయపడాల్సిన అవసరం లేదని ప్రిన్సిపల్ భరోసా**




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 22)**
కర్నూలు మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ పేరుతో రేగిన కలకలం చివరికి ఫేక్ ఫిర్యాదులుగా తేలడంతో ఎండ్ కార్డు పడింది. సీనియర్ విద్యార్థుల మధ్య ఉన్న అంతర్గత విభేదాలే ర్యాగింగ్ ఫిర్యాదులకు కారణమని పోలీసులు విచారణలో స్పష్టం చేశారు.ఇటీవల ర్యాగింగ్ జరుగుతోందని పేర్కొంటూ కాలేజీకి, నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ)కి ఈమెయిల్స్ రావడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ ఫిర్యాదుల తీవ్రత దృష్ట్యా కాలేజీ యాజమాన్యం వెంటనే స్పందించి, ఫిర్యాదు చేసిన వారు నేరుగా వచ్చి కలవాలని, ఎటువంటి భయం అవసరం లేదని హామీ ఇచ్చినా ఎటువంటి స్పందన రాలేదు.దీంతో కాలేజీ ప్రిన్సిపల్ డా. కే. చిట్టి నరసమ్మ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే రంగంలోకి దిగిన టూ టౌన్ పోలీసులు సాంకేతిక ఆధారాలతో విచారణ ప్రారంభించారు. ఈ క్రమంలో అదే ఈమెయిల్ ఐడీ నుంచి గతంలో కూడా ఇలాంటి ఫిర్యాదులు వచ్చినట్లు గుర్తించారు.పోలీసులు ఫోన్ ఐడీలు, ఈమెయిల్ లాగిన్స్ వంటి సాంకేతిక ఆధారాలను సేకరించి సంబంధిత విద్యార్థులను విచారించగా, మొదట వారు నిరాకరించినప్పటికీ ఆధారాలు చూపించడంతో చివరకు తామే ఈ మెయిల్స్ పంపినట్లు అంగీకరించారు. అంతర్గత సమస్యల కారణంగా ఒత్తిడితో ఇలా చేశామని వారు ఒప్పుకున్నారు.బుధవారం ప్రిన్సిపల్ ఛాంబర్లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ప్రిన్సిపల్ డా. చిట్టి నరసమ్మ మాట్లాడుతూ, కాలేజీలో ఎటువంటి ర్యాగింగ్ జరగలేదని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ప్రత్యేక వసతి సదుపాయం కల్పించామని తెలిపారు.
కాలేజీలో అన్ని స్థాయిల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు పనిచేస్తున్నాయని, చిన్న సమస్య వచ్చినా వెంటనే ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. ఈ ఘటనపై సంబంధిత విద్యార్థులను హాస్టల్ నుంచి పంపించామని, ఇకపై వారికి హాస్టల్‌లో ప్రవేశం ఉండదని వెల్లడించారు.
టూ టౌన్ సిఐ శ్రీధర్ మాట్లాడుతూ, ఎస్పీ ఆదేశాల మేరకు పూర్తి సాంకేతిక విచారణ జరిపామని, ఒకే ఈమెయిల్ ఐడీ నుంచి ఫిర్యాదులు వెళ్లినట్లు తేలిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ ప్రెస్ మీట్‌లో వైస్ ప్రిన్సిపల్ డా. శ్రీరాములు, డాక్టర్లు సింధియా, శుభప్రద, యాంటీ ర్యాగింగ్ కమిటీ చైర్మన్ డా. రామకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాత్రివేళల్లో కట్టుదిట్టమైన విజిబుల్ పోలీసింగ్

**షాపులు మూసివేతడ వాహనాల తనిఖీలు - డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్‌లు నేరాల నియంత్రణే లక్ష్యం**







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 22)**జిల్లాలో ప్రజల భద్రతను పెంపొందించేందుకు, నేరాల నియంత్రణకు కర్నూలు పోలీసులు రాత్రివేళల్లో కట్టుదిట్టమైన విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక చర్యలు చేపట్టారు.కర్నూలు పట్టణంలో సి.ఐ కంబగిరి రాముడు ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం రాత్రి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. రాత్రి 11 గంటల తర్వాత షాపులు మూసివేయించడంతో పాటు, నన్నూరు టోల్‌ప్లాజా వద్ద "స్టాప్, వాచ్ అండ్ గో" కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా వడ్డెగేరి జంక్షన్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టి అనుమానాస్పద వాహనాలను పరిశీలించారు. న్యూ బస్ స్టాండ్ పరిసరాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకున్నారు.ప్రజల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, నేరాల నియంత్రణ లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. రాత్రివేళల్లో అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులపై కఠిన నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు.చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎటువంటి సహనం ఉండదని, కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## కర్నూలులో పరిశ్రమల స్థాపనకు వేగం పెంచాలి

**ఎంఓయూ ప్రాజెక్టులపై కలెక్టర్ డా. ఏ. సిరి సమీక్ష**

**పెండింగ్ పరిశ్రమలను తక్షణమే ప్రారంభించాలని ఆదేశం**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 22)**
జిల్లాలో పరిశ్రమల స్థాపన ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఎంఓయూలు కుదిరిన మరియు అనుమతులు పొందిన ప్రాజెక్టులపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో అమలులో ఉన్న వివిధ పరిశ్రమల ప్రాజెక్టుల పురోగతిని కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ప్రాజెక్టుల అమలు వేగం పెంచడం, భూసేకరణ సమస్యలు, అవసరమైన అనుమతుల మంజూరు, ఇతర అడ్డంకుల పరిష్కారం వంటి అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు.
జిల్లాలో మొత్తం 38 పరిశ్రమల ఏర్పాటుకు ఎంఓయూలు కుదిరాయని పేర్కొన్న కలెక్టర్, ఇంకా ప్రారంభం కాని పరిశ్రమలను వెంటనే ప్రారంభించాలని సూచించారు. ఇప్పటికే ప్రారంభమైన ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని, పూర్తయిన పరిశ్రమలను తక్షణమే కార్యకలాపాల్లోకి తీసుకురావాలని ఆదేశించారు.
అన్ని పరిశ్రమలను నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేసి, జిల్లాలో పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అశోక్ కుమార్, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, ఎన్ఆర్ఈడిసి ఏపి డెవలప్మెంట్ ఆఫీసర్ వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా నివారణ మన చేతుల్లోనే

## అవగాహనతో ఐదు వ్యాధులకు చెక్

**కేఎంసి వైస్ ప్రిన్సిపల్ డా. సింధియా శుభప్రద పిలుపు - గ్రామస్థులు, విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమం**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 22)**
మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించడం ప్రతి ఒక్కరి చేతుల్లోనే ఉందని, సరైన అవగాహనతో దోమకాటును నివారిస్తే మలేరియాతో పాటు డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు వంటి పలు వ్యాధుల నుంచి దూరంగా ఉండవచ్చని కర్నూలు మెడికల్ కాలేజీ (కేఎంసి) వైస్ ప్రిన్సిపల్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా. సింధియా శుభప్రద తెలిపారు.
ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో దిన్నదేవరపాడు గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్ డా. ప్రసన్న రాణి నాయకత్వం వహించారు.

**థీమ్‌పై అవగాహన**
ఈ సందర్భంగా డా. సింధియా శుభప్రద మాట్లాడుతూ, 2026 సంవత్సరానికి సంబంధించిన థీమ్ "మలేరియా అంతానికి నడుం బిగిద్దాం.. ఇప్పుడు మనం చేయగలం, ఇప్పుడు మనం చేయాలి" అని వివరించారు. సమాజం మొత్తం కలిసి పనిచేస్తే మలేరియాను నిర్మూలించవచ్చని ఆమె పేర్కొన్నారు.

**దోమల నివారణపై సూచనలు**
దోమలు నిల్వ నీటిలో పెరుగుతాయని, వాటి పెరుగుదలను అడ్డుకోవడం ద్వారా వ్యాధులను నియంత్రించవచ్చని తెలిపారు. ఇందుకోసం ప్రజలు

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**
ఇంట్లో నీటి తొట్టెలను ప్రతి శుక్రవారం శుభ్రం చేయాలి నీరు పూర్తిగా ఎండిన తరువాత మాత్రమే తిరిగి ఉపయోగించాలి
ఖాళీ సీసాలు, కొబ్బరి బోండాలు, టెంకాయ చిప్పలు, పాత టైర్లు వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూడాలి
పరిసరాలను శుభ్రంగా ఉంచాలి లక్షణాలు కనిపిస్తే

**వెంటనే చికిత్స**
జ్వరం, వణుకు, తలనొప్పి వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స ప్రారంభించాలన్నారు. ఆలస్యం చేస్తే వ్యాధి తీవ్రత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇంటింటి ప్రచారం

**విద్యార్థుల భాగస్వామ్యం**
కమ్యూనిటీ మెడిసిన్ దత్తత గ్రామంలో ఎఫ్ఏపీ కార్యక్రమం కింద మెడికల్ విద్యార్థులు ఇంటింటికి తిరిగి ప్రజలకు మలేరియా నివారణపై అవగాహన కల్పించారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులు మలేరియా పై నాటిక ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు.
ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. పుష్పలత, డా. వైష్ణవి, సీనియర్ రెసిడెంట్లు డా. యాస్మిన్, డా. బ్రయాన్, లెక్చరర్ సురేష్ కుమార్, పీజీ వైద్యులు, హెల్త్ ఎడ్యుకేటర్లు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు మరియు యూజీ విద్యార్థులు పాల్గొన్నారు.
స్వచ్ఛత, జాగ్రత్తలు, అవగాహన ఈ మూడు పాటిస్తే మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులను సులభంగా నివారించవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

## ఆలూరు ఘటనపై కలెక్టర్ సీరియస్

**హాస్టళ్ల పర్యవేక్షణకు కఠిన ఆదేశాలు -సిబ్బంది నిర్లక్ష్యంపై చర్యలు**

**విద్యార్థులతో ఏకాంతంగా మాట్లాడి సమస్యలు తెలుసుకోవాలని సూచన**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 22)**
కర్నూలు జిల్లా ఆలూరు మండలం అరికెర సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఇటీవల జరిగిన సంఘటనపై జిల్లా కలెక్టర్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న కలెక్టర్, సంబంధిత అధికారులకు క్రమశిక్షణ, పర్యవేక్షణ అంశాల్లో కఠిన ఆదేశాలు జారీ చేశారు.
విద్యార్థులు క్రమశిక్షణతో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అలాగే సిబ్బంది నిర్లక్ష్యం లేదా అనుచిత ప్రవర్తనకు అసలు అవకాశం ఉండకూడదని స్పష్టం చేశారు. ఇప్పటికే జరిగిన ఘటనపై బాధ్యులపై చర్యలు తీసుకున్నామని పేర్కొంటూ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే మరింత కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లాలోని అన్ని హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తహసీల్దారులు, ఎంపీడీవోలు తమ పరిధిలోని వసతి గృహాలను తరచుగా పర్యవేక్షిస్తూ, విద్యార్థులతో ఏకాంతంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలని ఆదేశించారు.విద్యార్థుల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా, వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.
ఈ సమావేశంలో ఎస్ఈ ఇరిగేషన్ బాలచంద్ర రెడ్డి, జెడ్పీ సీఈఓ రమణా రెడ్డి, డీడబ్ల్యూఎంఏ పీడీ నరసింహ రెడ్డి, జిల్లా ఎంపీడీవోలు, ఏఈలు, ఏపీఓలు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా పోలీసుల బదిలీల కౌన్సిలింగ్ నిర్వహణ

**కర్నూలు జిల్లాలో 133 మంది పోలీసులకు బదిలీలు -ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ సూచనలు**






**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 22)**
కర్నూలు జిల్లాలో సాధారణ బదిలీలలో భాగంగా పోలీసు సిబ్బందికి పారదర్శకంగా బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియను నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో ఈ కౌన్సిలింగ్ కార్యక్రమం జరిగింది.జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ఒకే చోట ఐదు సంవత్సరాలు పూర్తి చేసిన సిబ్బందికి ఈ బదిలీల ప్రక్రియ చేపట్టారు. మొత్తం 133 మంది ఈ కౌన్సిలింగ్‌కు హాజరయ్యారు. వీరిలో 15 మంది ఎఎస్సైలు, 25 మంది హెడ్ కానిస్టేబుల్స్, 93 మంది కానిస్టేబుల్స్ ఉన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం పారదర్శకంగా బదిలీలు నిర్వహించామని తెలిపారు. గతంలో పనిచేసిన స్టేషన్లు, స్వంత మండలం, నియోజకవర్గం మినహాయించి ఇతర ప్రాంతాలను ఎంపిక చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఖాళీల ఆధారంగా స్టేషన్లను ఎంచుకోవాలని చెప్పారు.బదిలీలు పొందిన అనంతరం విధుల్లో మరింత బాధ్యతతో పని చేయాలని, అలసత్వానికి తావివ్వకూడదని ఎస్పీ సూచించారు. కోరుకున్న ప్రాంతాలకు బదిలీలు లభించడంతో పోలీసు సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.పోలీసు సిబ్బందికి అనుకూలంగా బదిలీలు నిర్వహించినందుకు జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు నాగరాజు ఎస్పీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, డిపిఓ ఏఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888
గురువారం 23 ఏప్రిల్ 2026

# లెనిన్ 156వ జయంతి ఘనంగా నిర్వహణ

## సమసమాజ స్థాపనకు మార్క్సిజం-లెనినిజం మార్గమే సిపిఐ నేతలు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 22)**
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నగర సమితి ఆధ్వర్యంలో కామ్రేడ్ వ్లాదిమిర్ లెనిన్ 156వ జయంతి వేడుకలు స్థానిక సిఆర్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ నగర కార్యదర్శి పి. రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్. మునెప్ప, నక్కి లెనిన్ బాబు లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, 1870 ఏప్రిల్ 22న రష్యాలో జన్మించిన లెనిన్ ప్రపంచ గమనాన్ని మార్చిన మహానుభావుడని పేర్కొన్నారు. తరాలు మారినా, విభిన్న సిద్ధాంతాలు వచ్చినా సమాజంపై అతని ప్రభావం చెరిగిపోదన్నారు. మానవజాతి మనుగడ ఉన్నంతకాలం దోపిడీ, పీడనలు అంతమై సమసమాజం ఏర్పడే వరకు లెనిన్ ఆలోచనలు ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను పథకాల పేరుతో మభ్యపెడుతున్నాయని విమర్శించారు."ఆపరేషన్ కగార్" పేరుతో ఆదివాసీలు, గిరిజనులను అడవుల నుంచి బహిష్కరించడం దారుణమని అన్నారు. కేంద్రంలోని




భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని విస్మరించి మనువాద భావజాలాన్ని అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. దున్నేవారికే భూమి దక్కాలనే నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలని, మార్క్సిజం-లెనినిజం సిద్ధాంతాలు బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు, సిపిఐ నగర సహాయ కార్యదర్శులు సి. మహేష్, డి. శ్రీనివాసరావు, జి. చంద్రశేఖర్, నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, రామచంద్ర, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షుడు బి. నాగరాజు, మహిళా సమైక్య నాయకురాలు మునెమ్మ, నగర నాయకులు చందు, హుషాన్, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జలధారజలహారతి పనులు వెంటనే ప్రారంభించాలి

## అనుమతులు లేని పనులకు ఈరోజే ప్రతిపాదనలు - పారదర్శకత, సమయపాలనపై కలెక్టర్ డా. ఏ. సిరి దృష్టి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 22)**
జలధారజలహారతి కార్యక్రమం కింద ఇప్పటికే అనుమతులు పొందిన అన్ని పనులను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో మండల స్థాయి అధికారులు, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది, ఏపీఓలతో ప్రత్యక్షంగా మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.

**పనులు వేగవంతం చేయాలి**
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జలధారజలహారతి పరిధిలో ఇప్పటికే అనుమతులు పొందిన కొత్త ఫారం పాండ్లు, ఫీడర్ ఛానెల్ డి-సిల్టింగ్, చెరువుల పూడిక తీత, పెర్కోలేషన్ ట్యాంకుల శుభ్రపరిచే పనులను వెంటనే ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని సూచించారు.

**అనుమతులపై నిర్లక్ష్యం వద్దు**
ఇంకా అనుమతులు పొందని పనుల విషయంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించకూడదని హెచ్చరించారు. ఏపీడబ్ల్యూఆర్ఐఎంఎస్ (ఏడబ్ల్యుపి డబ్ల్యూఆర్ఐఎంఎస్) పోర్టల్‌లో పని వివరాలను పూర్తిగా నమోదు చేసి, ఈరోజే





రాత్రి లోపు కలెక్టర్ అనుమతుల కోసం ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.

**ఖచ్చితమైన అంచనాలతో ప్రతిపాదనలు**
ఏపీఓలు, ఏఈలు స్థానిక ప్రజాప్రతినిధుల తీర్మానాలతో పాటు సరైన అంచనాలు సిద్ధం చేసి సమర్పించాలని స్పష్టం చేశారు. పనుల అమలులో పారదర్శకతతో పాటు సమయపాలన తప్పనిసరిగా పాటించాలన్నారు.

పచ్చదనంతో అనుసంధానం
జిల్లా డీడబ్ల్యూఎంఏ వద్ద అందుబాటులో ఉన్న సుమారు 10 లక్షల మొక్కలను విస్తృతంగా నాటాలని సూచించారు. జలధార పనులను పచ్చదనం పెంపుతో అనుసంధానం చేసి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని తెలిపారు.

భూగర్భ జలాల పెంపు లక్ష్యం
ఈ చర్యల ద్వారా భూగర్భ జలాల నిల్వలు పెరిగి, వాతావరణ సమతుల్యతకు దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

స్వీయ గణనపై ఆదేశాలు
ఎన్ఆర్‌జీఎస్ పనులకు హాజరయ్యే కార్మికులతో జనాభా లెక్కల సేకరణలో భాగంగా సెల్ఫ్ ఎనుమరేషన్ (స్వీయ గణన) నిర్వహించాలని ఆదేశించారు. దీని ద్వారా ఖచ్చితమైన జనాభా వివరాలు లభించి, సంక్షేమ పథకాల అమలు మరింత సమర్థవంతంగా జరుగుతుందని తెలిపారు.

# అంగన్వాడీలకు సెన్సస్ డ్యూటీలు రద్దు చేయాలి: సిఐటియు





**ఓర్వకల్లు ప్రతినిధి, ఏప్రిల్ 22,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బుధవారం రోజున ఓర్వకల్లు మండలం తహసిల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు కృష్ణవేణి అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియుఅధ్యక్ష కార్యదర్శులు ఎస్ షాజహాన్ జి శ్రీధర్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్త జనాభా కుల గణన సర్వే అంగన్వాడీలపై ఒత్తిడి చేస్తున్నారు సర్వేలన్నీ ఆన్లైన్లో పొందుపరచాలని మాకు సాధ్యం కాదని చెబుతున్న అధికారులు బలవంతం చేయడం తగదని వారు అన్నారు చిన్నపిల్లలకు బాలింతలకు పౌష్టికాహారం సరఫరా చేయడం మాకు సరిపోతుందన్నారు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఎన్నో పోరాటాలు చేసిన ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు గత ప్రభుత్వంలో 42 రోజులు దీక్షలు చేస్తే ఒక్కరోజు వేతనం తీసివేయలేదు అని అన్నారు, కానీ కూటమిప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు రోజులు దీక్షలు చేస్తే వేతనం కట్ చేయడం దుర్మార్గం యువ గళం పాదయాత్ర సందర్భంగా ప్రభుత్వం వచ్చిన వెంటనే పక్క రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వం కన్నా అదనంగా వేతనం పెంచుతామని చెప్పారు రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు ఇంతవరకు పెంచలేదని వారు అన్నారు ఇప్పటికైనా సెన్సస్ బూతు లెవెల్ ఆఫీసర్ డ్యూటీలు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో రాబోవు రోజుల్లో కార్మిక రంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మహేశ్వరి భారతి, చంద్రకళ, శోభ వెంకటేశ్వర ,శాంత కుమారి, రాజ్యలక్ష్మి, శివకుమారి తదితరులు పాల్గొన్నారు

# ఏపీ మోడల్ స్కూల్ మధ్యాహ్న భోజన ఏజెన్సీని తక్షణమే తొలగించాలి

## అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏ ఐ ఎస్ ఎఫ్)

## బేతంచెర్ల ,నంద్యాల జిల్లా.

**బేతంచర్ల ప్రతినిధి, ఏప్రిల్ 22,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**



ఏపీ మోడల్ స్కూల్ నందు నాణ్యత లేకుండా ఇష్ట రాజ్యాంగ చేస్తున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీ ని తక్షణమే తొలగించాలి విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి.బేతంచెర్ల మండల పరిధిలోని గోర్మానకొండ వద్ద ఉన్న ఏపీ మోడల్ స్కూల్ లో మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్న వంట ఏజెన్సీ పై తక్షణమే శాఖపరమైన చర్యలు తీసుకొని తక్షణమే తొలగించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యాన్న ఉదయ్ కుమార్ మండల కార్యదర్శి ప్రదీప్ లు స్థానిక మండల విద్యాధికారి కార్యాలయం ముందు నిరసన తెలిపి అనంతరం మండల విద్యాధికారి 2 అబ్రహం గారికి వినతి పత్రం సమర్పించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బేతంచెర్ల మండల పరిధిలోని గోర్మన్ కొండ వద్ద ఉన్న ఏపీ మోడల్ స్కూల్ లో మధ్యాహ్నం భోజన భోజనం నిర్వహిస్తున్న వంట ఏజెన్సీ పై తక్షణమే శాఖపరమైన చర్యలు తీసుకొని తక్షణమే తొలగించాలి విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుండా వారి కడుపు కొడుతూ తమకు ఎవరు ఏమి చెప్పకూడదు మేము పెట్టింది తినాలి అని ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని అనేకసార్లు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం హెచ్చరించిన తీరు మార్చుకోకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసి కడుపు మాడుస్తున్న వంట ఏజెన్సీ ని తక్షణమే తొలగించాలని కనీసం వచ్చే విద్యా సంవత్సరం నుండి అయిన విద్యార్థులకు తగిన పౌష్టిక ఆహారం అందించి విద్యార్థులకు న్యాయం చేయవలసినదిగా ఫిర్యాదు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ఖాదిర్, విష్ణు ,సుదర్శన్, మురళీకృష్ణ, సునీల్, అబ్దుల్లా, మురళి, మహేష్, చరణ్, మధు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ధరిత్రిని కాపాడుకోవడం మన అందరి బాధ్యత


## : ప్రిన్సిపాల్ డా. ఎస్. లలిత

**బనగానపల్లె ఏప్రిల్ 22 (రిపబ్లిక్ న్యూస్)**




బనగానపల్లె పట్టణంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ధరిత్రి దినోత్సవాన్ని (ఎర్త్ డే – 2026) బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాలలోని వృక్షశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.
ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. లలిత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రపంచానికి అవసరమైన సహజ వనరులను కాపాడడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని ఆమె పేర్కొన్నారు.విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో సైనికుల్లా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.వృక్ష శాస్త్రం అధ్యాపకురాలు డా. జె. వసుంధర పర్యవేక్షణలో విద్యార్థులు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం విద్యార్థులందరితో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థుల్లో పర్యావరణంపై ఆసక్తిని పెంచేందుకు ఆన్‌లైన్ క్విజ్ పోటీలను కూడా నిర్వహించారు.
"మన భూమి మన బాధ్యత" అనే నినాదంతో నిర్వహించిన ఈ వేడుకల్లో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వైఎస్ఆర్సిపి నాయకుడిని పరామర్శిస్తున్న బుగ్గన అర్జున్ రెడ్డి



**బేతంచెర్ల ప్రతినిధి, ఏప్రిల్22,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**



బేతంచెర్ల పట్టణంలో ని కోటపేట కాలనీకి చెందిన వైసిపి నాయకులు కంసలి శ్రీనివాస ఆచారి ఈనెల మూడవ తారీఖున జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు తీసేశారు, గాయపడి కోలుకుంటున్న ఆచారిని బుధవారం మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గారి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి పరామర్శించారు ఆచారి నివాసానికి వెళ్లిన ఆయన.. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, మెరుగైన వైద్యం కోసం ఏ అవసరం ఉన్నా తన దృష్టికి తీసుకు రావాలని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, మాజీ మద్దిలేటి స్వామి చైర్మన్ సిహెచ్ లక్ష్మిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, కౌన్సిలర్ ఇబ్రహీం, మండల కన్వీనర్ కుంచ తిరుమలేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కాళేశ్వరంపై కాంగ్రెస్ సర్కారు కుట్రలకు షాక్ ఇచ్చిన హైకోర్టు

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 22( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
ఈ సందర్భంగా జోగుపేట మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం మాట్లాడుతూ ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను నిలిపేస్తూ తీర్పునిచ్చిన ధర్మాసనం ఘోష్ కమిటీ విచారణలో రాజ్యాంగ విలువల ఉల్లంఘన జరిగిందని తేల్చి చెప్పడంతో కేసీఆర్, హరీశ్ రావు గారికి దక్కిన ఊరటన్యాయస్థానం సాక్షిగా గెలిచిన ధర్మం.. సత్యమే గెలిచింది ఈ గెలుపు రాబోయే 2028 ఎన్నికల్లో బి ఆర్ఎస్ విజయం కాయంగా అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను ఎట్ట నిలువను మించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే ఆసన్నం సందర్భం ప్రజలు సారు కెసిఆర్ అంటూ నినదిస్తున్నారు దీన్ని ఆపడం ఎవరి తరం కాదు అని ఆయన అన్నారు




# డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దాలి..

## దండి మార్చ్ 2.0 వైబ్రేట్ అఫ్ కలాం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం..




**ఉరవకొండ ఏప్రిల్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణంలో ఏపీ ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో బుధవారం దండి మార్చ్ 2.0 వైబ్రేట్స్ ఆఫ్ కలాం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉరవకొండ నియోజకవర్గం కోఆర్డినేటర్ రమేష్ బాబు అధ్యక్షతన మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ప్రొహిబిషన్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ సీఐ రవిచంద్ర మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మద్యం, పాన్ పరాగ్, సిగరెట్, గంజాయి, కొకైన్ వంటి మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని అదేవిధంగా మీ పరిసర ప్రాంతాలలో గుర్తు తెలియని వ్యక్తులు మత్తు పానీయాలు వినియోగించే వ్యక్తులను గమనించి స్థానిక పోలీస్ శాఖ, ప్రొహిబిషన్, ఎన్ఫోర్స్మెంట్ శాఖ అధికారులకు ఉన్నఫళంగా తెలియజేయాలని పేర్కొన్నారు. అనంతరం వైబ్రేట్స్ ఆఫ్ కలాం ఆర్గనైజేషన్ ప్రతినిధి రమేష్ బాబు మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఉన్న ఉరవకొండ కళ్యాణదుర్గం రాయదుర్గం వంటి ప్రాంతాల వాసులు మద్యం, మత్తు పదార్థాలకు బానిస కాకుండా మీ పిల్లలను కుటుంబాలను చదివించుకొని విజ్ఞానవంతులుగా చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ గురుకులం విద్యార్థినులతో మాదకద్రవ్యాలపై అవగాహన కల్పిస్తూ వారితో ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా జాతీయపతాకం సాక్షిగా, భరతమాత సాక్షిగా, అంటూ నినాదాలతో జాతీయ పతాకం అంబేద్కర్ గురుకులం ప్రాంగణంలో జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్ఞాన ప్రసన్న, మంజులా దేవి, వాణి, తదితర ఉపాధ్యాయులు ప్రొహిబిషన్ మరియు ఎన్ఫోర్స్మెంట్ శాఖ ఎస్సై పోతులయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# వేసవి సెలవుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -తాళం వేసిన ఇండ్లపై దొంగల గురి ఎక్కువ

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 22 ప్రజా రిపబ్లిక్**



వేసవి సెలవుల్లో అన్ని స్కూళ్లకు సెలవులు ఇవ్వడంతో అందరూ తమ సొంత ఊర్లకు వెళుతూ ఉంటారు. ఇదే అదునుగా చూసుకొని దొంగలు దొంగతనం చేయడానికి వేచి చూస్తూ ఉంటారు. కానీ ప్రజలు గుర్తుపెట్టుకోవాల్సింది ఇండ్లలో ఉన్న బంగారం కానీ డబ్బులు కానీ బ్యాంకు లాకర్లో కానీ తమ వెంట తీసుకు వెళ్ళడం మంచిది. అలాగే తాళం వేసి వెళ్లేటప్పుడు ఇరుగు పొరుగు వాళ్లకు చెప్పి వెళ్లడం మంచిది. తాళం వేసి వెళ్లేటప్పుడు ఇంట్లో లైట్లు వేయాలి అలాగే చెప్పులు బయట వదలాలి. ఇలా చేయడం వల్ల దొంగలు కూడా ఎవరో ఉన్నారని భావిస్తారు. పేపర్ బాయ్ పాలు పోసే వారికి ముందుగానే తెలియజేయాలి. మహిళలు ఒంటరిగా వెళ్లేటప్పుడు చుట్టుపక్కల గమనిస్తూ వెళ్లాలి. పెళ్లిళ్లకు టూర్లకు వెళ్లేవారు. జాగ్రత్తగా ఉండాలి. బయట నిద్రించే వారు ఆభరణాలు జాగ్రత్తగా ఉంచుకోవాలి. ఎవరైనా అనుమాన స్థితిలో తిరిగితే వెంటనే 100 నెంబర్ కి డయల్ చేయాలని జోగిపేట సీఐ తెలియజేశారు.

# ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు 60 గజాల నుండి 75 గజాల వరకు పెంచాలి

## పెద్ద కుటుంబం ఉన్నవాళ్లకు 60 గజాల ఇల్లు ఎలా సరిపోతుంది ?

**ఆందోల్ ఏప్రిల్ 22 ప్రజా రిపబ్లిక్ న్యూస్**



ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చెప్పినటువంటి 6 గ్యారంటీల పథకాలలో ముఖ్యమైన పథకం ఇందిరమ్మ ఇల్లు ఒకటి, ఇల్లు లేనటువంటి వాళ్లకు ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టిస్తున్నారు. ఇంటి స్థలం ఉన్నటు వంటి వాళ్లకు ఇల్లు కట్టిస్తున్నారు. దీనికి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు కానీ చిన్న కుటుంబం ఉన్నవాళ్లకు 60 గజాల లోపు ఇల్లు కట్టించడం బాగానే ఉంది కానీ పెద్ద కుటుంబం ఉన్నవాళ్లకు పెద్ద సమస్యగా మారింది. దీనికి ప్రభుత్వం పెద్ద మనసు చేసుకొని 75 గజాల వరకు అనుమతి ఇప్పించవలసిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రజల కోరుతున్నారు. అదేవిధంగా విడతలవారీగా వచ్చేటటువంటి ఇందిరమ్మ లోన్లు సమయానికి బ్యాంకు ఖాతాల్లోవేయించలని ఇంకా ఇందిరమ్మ ఇండ్లు రానటువంటి వాళ్లను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా సమస్య మా బాధ అర్థం చేసుకుంటారని కోరుతున్నాము.

# గ్రామీణ పారిశుధ్యం పై దృష్టి పెట్టాలి

**చౌడేపల్లి ప్రతినిధి ఏప్రిల్ 22 రిపబ్లిక్ న్యూస్**



గ్రామీణ ప్రాంత పారిశుధ్యం పై దృష్టి పెట్టాలని డివైఎంపీడీవో గఫూర్ అన్నారు మండలంలోని ఆమెనిగుంట పంచాయితీ సింగిరిగుంట పందిళ్ళపల్లి తదితర ప్రాంతాలలో ఆయన ఉదయాన్నే చెత్త సేకరణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. హరిత రాయబారులు ప్రతి ఇంటి నుంచి తడి పొడి చెత్తలను సేకరించి సమీపంలోని ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాలలో నిల్వ చేయాలన్నారు అక్కడ సేంద్రియ ఎరువుల తయారీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ప్రతి ఇంటికి వెళ్లి చెత్తను సేకరించి ప్రభుత్వ లక్ష్యాలను అధిగమించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పి డి ఓ లు మోహన్, అమరనాథ్, హరిత, రాయబారులు గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

# మహిళలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి



**చౌడేపల్లి ప్రతినిధి ఏప్రిల్ 22 రిపబ్లిక్ న్యూస్**



మహిళలు చట్టాల పట్ల సమాజ పోకడల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఎస్సై చిన్నారెడ్డప్ప అన్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ దిరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు, బుధవారం బోయకొండ నందు మహిళలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో చౌడేపల్లి ఎస్సై చిన్న రెడ్డప్ప సిబ్బంది పాల్గొని ప్రజలకు విలువైన సూచనలు అందించారు టీనేజ్ వయస్సులో ఎదురయ్యే ఆకర్షణలను నియంత్రించకపోతే భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను వివరించారు. ఫోక్సో చట్టం పై పూర్తి వివరణ ఇచ్చారు చదువు ద్వారా వ్యక్తిగత స్థాయి ఎలా పెంపొందించుకోవచ్చో మన ప్రవర్తన ఇతరులకు ఆదర్శంగా ఉండాల్సిన అవసరం తల్లిదండ్రులను ఆర్థిక ఇబ్బందులకు గురిచేయకుండా బాధ్యతగా ఉండడం వంటి వాటిపై అవగాహన కల్పించారు. చిన్న చిన్న విషయాలకు గొడవలు పడకుండా సహనంతో వ్యవహరించాలన్నారు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, సెల్ ఫోన్ల ద్వారా జరుగుతున్న మోసాలు వాటిపట్ల అప్రమత్తంగా ఉండాల్సిన విధానం వంటి వాటిపై అవగాహన కల్పించారు.

గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వల్ల పిల్లల జీవితాలకు కలిగే దుష్ప్రభావాలు అంతేకాకుండా, మహిళలు పిల్లల భద్రత కోసం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన శక్తి యాప్ ఉపయోగాలు, అత్యవసర సహాయ నెంబర్లు 1930, 112, 1098 గురించి విద్యార్థులకు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చట్టాలపై అవగాహనతో పాటు బాధ్యతాయుతమైన ప్రవర్తన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించినట్లు పోలీస్ అధికారులు తెలిపారు మదనపల్లి శక్తి టీం సభ్యులు మునికుమార్ నాయక్, శశికళ, మణికంఠ, వీణ కుమారి స్థానిక మహిళలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మహానందిలో నేడు వార్షిక గంగా పుష్కరోత్సవం

**మహానంది, ఏప్రిల్ 22, (రిపబ్లిక్ న్యూస్)**



మహానంది క్షేత్రంలో గురువారం వార్షిక గంగా పుష్కరోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ వేద పండితులు రవిశంకర్ అవధాని తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వైశాఖ శుద్ధ సప్తమి సందర్భంగా మహానంది దేవస్థానం ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వైశాఖ శుద్ధ సప్తమి వేడుకలు వైభవంగా చేపడుతున్నట్లు చెప్పారు. మహానందిలోని రుద్రగుండం కోనేరులో వైశాఖ శుద్ధ సప్తమి రోజున జరిగే అద్భుతం ఎంతో అమోఘమైనదని అన్నారు. ఆ రోజున గంగాదేవి స్వయంగా ఇక్కడి నంది తీర్థానికి చేరుకొని సంకల్ప స్నానమాచరించి శుద్ధిని పొందుతుందని మహాశివపురాణంలో పేర్కొన్నట్లు చెప్పారు. అంతటి మహిమాన్వితమైన రుద్రగుండం కోనేరులో స్నానం చేసే భక్తులకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు. మహానందిలోని రుద్రగుండం కోనేరులో వైశాఖ శుద్ధ సప్తమి రోజున పుణ్యస్నానం ఆచరిస్తే 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే గంగానది పుష్కరాల స్నానం చేసిన ఫలితం దక్కుతుందని స్పష్టం చేశారు. అందులో భాగంగా మహానందిలో గురువారం ఉదయం శ్రీ గంగాదేవి అమ్మవారిని మేళ తాళాలు, భాజా భజంత్రీలతో స్వాగతం పలుకుతూ రుద్రగుండం కోనేరులోకి తీసుకెళ్లి పంచలింగాల మండపంలో కొలువు తీర్చి విశేష ద్రవ్య అభిషేక పూజల అనంతరం గంగాదేవికి నందితీర్థంలో పుణ్యస్నాల కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం స్నానాలకు భక్తులను అనుమతిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రలు కావాలని విజ్ఞప్తి చేశారు.

# కన్నమడకల గ్రామంలో సిలికా న్ సాండ్ పరిశ్రమ వల్ల దుమ్ము ధూళి పడి నష్టపోయిన రైతులందరినీ ఆదుకోవాలి.

**ఓర్వకల్లు ప్రతినిధి, ఏప్రిల్ 22,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

రైతులను ఆదుకోకపోతే ప్రత్యక్ష ఆందోళన చేపడుతాం
ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ కన్నమడకల గ్రామ సర్పంచ్ ఖాసిం డిమాండ్
కేతవరం పొలిమేరలోని సర్వే నంబరు 288 లో సిలికాన్ సెండ్ ఉత్పత్తి అవుతున్నది ఈ పరిశ్రమ యజమాని అధికార పార్టీకి చెందిన కేఈ ప్రభాకర్ (ధరణి మినరల్స్)మరియు వారి అనుయాయులు నడుపుతున్న పరిశ్రమ వల్ల నష్టపోతున్న భూములను రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ పర్యటించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పరిశ్రమకు ఎటువంటి అనుమతులు లేకపోయినప్పటికీ వారికున్న రాజకీయ పలుకుబడితో ఇదేచ్ఛగా నడుపుతున్నారు ఈ పరిశ్రమ వల్ల చిన్న సన్నకారు రైతుల భూములు దుమ్ముతోని ధూళితోని నిండిపోయి పంట దిగుబడులు రావడం లేదు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న అధికారులు అటువైపు చూడలేదు పొల్యూషన్ అధికారులు గానీ రెవెన్యూ అధికారులు గానీ అటువైపు కూడా చూడలేదు రైతులు మాత్రం తీవ్రంగా నష్టపోతున్నారు అంటే కేవలం పరిశ్రమల అధిపతుల లాభాపేక్షమాత్రమే తప్ప రైతులకు జరిగే అన్యాయం మాత్రం పట్టించుకోవడం లేదు ఇప్పుడైనా తక్షణమే కేఈ ప్రభాకర్ పేరుతో నడుస్తున్నటువంటి పరిశ్రమ గాని అక్కడ రైతులకు నష్టం చేస్తున్నటువంటి పరిశ్రమలు కానీ మూసివేయాలి లేదా రైతులను పూర్తిగా ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలి లేకుంటే పెద్ద ఎత్తున పరిశ్రమ మూతపడేంతవరకు రాజకీయాలకతీతంగా రైతులందరినీ కూడా ఐక్యం చేసి ఆందోళన చేపడుతామని ఈ సందర్భంగా రామకృష్ణ హెచ్చరించారు.

# ద్విచక్ర వాహనాలపై దూసుకెళ్లిన కారు

## ధ్వంసమైన నాలుగు వాహనాలు -ఐదు మంది క్షతగాత్రులు







**కుప్పం, ఏప్రిల్ 22 (రిపబ్లిక్ న్యూస్):**

నాలుగు ద్విచక్ర వాహనాలపై కారు దూసుకెళ్లిన ఘటన బుధవారం నాడు కుప్పం మండలం మల్లానూరు గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు మల్లా నూరు నుండి కుప్పం వైపు వస్తున్న కారు ఎదురుగా వస్తున్న నాలుగు ద్విచక్ర వాహనాలను ఢీ కొట్టినట్టు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో మొత్తం ఐదు మంది తీవ్ర గాయాలు పాలు కాగా ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం పి ఈ ఎస్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. క్షతగాత్రులలో ముగ్గురు కుప్పం మండలానికి చెందినవారు కాగా మరో ఇద్దరు కర్ణాటక రాష్ట్రం కే జి ఎఫ్ ప్రాంతానికి చెందినవారుగా స్థానికులు తెలిపారు. ప్రమాదానికి గురి అయిన క్షతగాత్రులలో సింగారపురం గ్రామానికి చెందిన సి.కేశవన్, కుప్పం పట్టణం సామగుట్టపల్లి, హనుమంతు కోటాలు ప్రాంతానికి చెందిన వెంకటేష్, శీగలపల్లి ప్రాంతానికి చెందిన తిమ్మాజీ లు కుప్పం ప్రాంతానికి చెందినవారు కాగా, కర్ణాటక రాష్ట్రం కేజీఎఫ్ మారి కుప్పం ప్రాంతానికి చెందిన విజయ్ బాబు, స్వామినాథపురం ప్రాంతానికి చెందిన ప్రభు లు ఉన్నట్టు తెలుస్తోంది. గాయాలు పాలైన క్షతగాత్రులకు పి ఈ ఎస్ వైద్య కళాశాల నందు చికిత్స జరుగుతుండగా, వారికి ఎలాంటి ప్రాణభయం లేదని వైద్యులు ద్వారా తెలిసింది. అయితే ప్రమాదంలో తీవ్రంగా గాయపడడం చేత మరో 24 గంటలు క్షతగాత్రులను వైద్యుల పర్యవేక్షణలో ఉండాలని సూచించినట్టు తెలుస్తోంది. ప్రమాదానికి కారణమైన కారును కుప్పం పట్టణ సహకార బ్యాంకు మేనేజరుగా వ్యవహరిస్తున్న శివకృష్ణ నడిపినట్టు స్థానికులు తెలిపారు. కారు అతివేగం కారణంగానే నాలుగు ద్విచక్ర వాహనాలపై దూసుకెళ్లినట్టు స్థానికులు ద్వారా తెలిసింది. అయితే ప్రమాదానికి గల కారణాలు, నిజా నిజాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

# ఘనంగా సిపిఐ (యమ్ యల్) లిబరేషన్ పార్టీ 57వ వ్యవస్థాపక దినోత్సవం

**అనంతపురం క్లాక్ టవర్, 22 ఏప్రిల్ ,(రిపబ్లిక్ న్యూస్ ):**

సిపిఐ (యమ్ యల్) లిబరేషన్ పార్టీ 57వ వ్యవస్థాపక దినోత్సవాన్ని, కామ్రేడ్ లెనిన్ జయంతి అనంతపురంలో యన్ జి ఓ హోమ్ నందు పార్టీ జిల్లా కమిటి నాయకులు లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మొదటగా కామ్రేడ్ లెనిన్ కు, అమరవీరులకు నివాళు లర్పిస్తూ అదే విధంగా పార్టీ సీనియర్ నాయకులు అమరుడు కామ్రేడ్ శేషగిరిరావు గారికి సంతాపాన్ని తెలియజేస్తూ కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగింది, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి వేమన , టి ఎస్ వలి గౌరవ అధ్యక్షుడు హాజరయ్యారు.



**అమెరికాలో ట్రంప్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత**

ఈ సందర్భంగా వేమన, ఆర్ వి వి రాష్ట్ర నాయకులు వెంకటేష్ , నాయకులు మాట్లాడుతూ, ప్రస్తుత ప్రపంచ పరిస్థితులు తీవ్రమైన కల్లోలాలతో నిండిపోయాయని పేర్కొన్నారు. ఇరాన్‌పై అమెరికాఇజ్రాయెల్ యుద్ధం ఇది అమెరికా సామ్రాజ్యవాద ఆధిపత్యానికి ఒక పెద్ద సవాలుగా మారుతోందన్నారు. యుద్ధ ప్రారంభ దశలో త్వరగా విజయాన్ని సాధిస్తామనే అంచనాలు విఫలమయ్యాయని, ఇరాన్ ప్రజలు, నాయకత్వం గొప్ప స్థైర్యాన్ని ప్రదర్శిస్తున్నారని తెలిపారు. అమెరికాలో ట్రంప్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెరుగుతోందని, యూరోపియన్ దేశాలు కూడా ఈ యుద్ధానికి దూరంగా ఉంటున్నాయని పేర్కొన్నారు. ఈ యుద్ధ ప్రభావం గల్ఫ్ ప్రాంతంలో పనిచేస్తున్న భారతీయులపై తీవ్రంగా పడుతోందని, లక్షలాది మంది ప్రవాస కార్మికులు అనిశ్చిత పరిస్థితులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాగే, ఈ యుద్ధం కారణంగా దేశంలో ఇంధనం, గ్యాస్ , ఎరువుల సంక్షోభం తీవ్రరూపం దాల్చిందని. ఇది కోవిడ్ కాలం లాక్‌డౌన్ పరిస్థితులను గుర్తు చేస్తున్నదన్నారు. విదేశాంగ విధాన వైఫల్యాలు, ఆర్థిక సంక్షోభం కలిసి దేశంలో కొత్త పోరాట పరిస్థితులను సృష్టిస్తున్నాయని చెప్పారు.

గ్రామీణ ఉపాధి హామీ చట్టం బలహీనపరచబడటం వల్ల గ్రామీణ ఉపాధి సమస్య మళ్లీ తీవ్రతరమవుతోందని పేర్కొన్నారు.

**మహిళా బిల్లును వ్యతిరేకించిందంటూ తప్పుడు ప్రచారం**

కానీ ప్రధాని నరేంద్ర మోదీ ఈ అంశంపై కనీసం స్పష్టమైన స్పందన ఇవ్వకపోవడం తీవ్రంగా ఖండించాల్సిన విషయం.

ముఖ్యంగా బిజెపి ఎన్నికల సమయంలో ప్రతిసారి ప్రజలను పక్కదారి పట్టించేందుకు చేపడుతున్న చర్యలలో ఈసారి డి లిమిటేషన్ పేరుతో దేశంలో ప్రజల దృష్టిని ఎన్నికల నుంచి పక్కకు మళ్ళించడానికి ప్రయత్నం చేయడం జరిగింది నిజానికి డి లిమిటేషన్ బిల్లుకు, మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంబంధం లేకుండా కానీ ప్రజలకు ఇండియా కూటమి మహిళా బిల్లును వ్యతిరేకించింది అంటూ తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజల దృష్టిని ఎన్నికల సమయంలో పక్కదారి పట్టించడం జరుగుతుంది దీనిని మన రాష్ట్రంలో పాలక ప్రతిపక్ష పార్టీలు అన్నీ కూడా మోడీకి వత్తాసు పలకడాని ఖండించి దగ్గర విషయం ఎందుకంటే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుంటే ఆంధ్ర ప్రదేశ్ నాయకులు మాత్రం మోడీకి మోకరిల్లిపోతున్నారు. సిపిఐ (యమ్ యల్) లిబరేషన్ పార్టీ నక్సల్బరి రైతాంగ ఉద్యమ స్ఫూర్తితో ఏర్పడిన పార్టీగా, ప్రతికూల పరిస్థితుల్లో కూడా ప్రజలతో కలిసి ముందుకు సాగుతోందని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం ముగిసిందనే అంచనాలను తలకిందులు చేస్తూ, ప్రపంచవ్యాప్తంగా తిరిగి బలపడుతోందని పేర్కొన్నారు.

దేశంలో ఫాసిస్టు శక్తులు పెరుగుతున్న ఈ సమయంలో, సార్వభౌమ, లౌకిక, సామ్యవాద, ప్రజాస్వామ్య గణతంత్రం కోసం పోరాటాన్ని మరింత బలపరచాలని పిలుపునిచ్చారు. అమరవీరుల ఆశయాలను సాధించడానికి పార్టీని విస్తరించి బలోపేతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమం చివరిలో ఎవరైతే దీర్ఘకాలంగా పార్టీకి పనిచేసిన కామ్రేడ్ మహబూబ్ సాబ్, కామ్రేడ్ ప్యారి నీ గౌరవంగా వారినీ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ (యమ్ యల్) లిబరేషన్ పార్టీ జిల్లా కమిటి నాయకులు పరుశురాముడు, మహబూబ్ సాబ్ , సుజాతమ్మ, కన్యాకుమారి, ప్యారి, కార్మిక సంఘం నాయకులు సాకే లక్ష్మణ్, నవీర్, కృష్ణ, విద్యార్థి సంఘం నాయకులు శివ కుమార్ , భీమేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రిపబ్లిక్



# ర్యాంకుల గోల విద్యార్థులపై ఒత్తిడి !

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 (రిపబ్లిక్ న్యూస్):**
టీవీలు, పేపర్ల నిండా ర్యాంకుల గోల. మా వద్ద చదివిన వారికి ర్యాంకులే ర్యాంకులు అంటూ... ప్రకటనలు..1,2,3 ఇలా టీవీల్లో ఊదరగొడుతున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే...ర్యాంకుల గొడవలో పిల్లల్లో సృజనాత్మకతను దెబ్బతీస్తున్నారు. లక్షల్లో ఫీజులు వసూళ్లు చేసి, పేద మధ్యత తరగతి వారిని మాయలో పడేస్తున్నారు. ఇంతపెద్ద దేశంలో ఇలాంటి చదువులు సాగుతున్నందుకు సిగ్గుపడాలి. ప్రభుత్వ విద్యారంగం పూర్తిగా భ్రష్టు పడుతోంది. ప్రభుత్వ హాస్టళ్లు నానాటికి తీసికట్టుగా తయారవుతున్నాయి. విద్యార్థులకు సరైన తిండి దక్కడం లేదు. ఫుడ్ పాయిజనింగ్‌తో చస్తున్నారు. అయినా పెద్దగా చర్యలు తీసుకోవడం లేదు. నానా రకాల పేర్లతో హాస్టళ్లు పెట్టి పిల్లలను ఘోష పెడుతున్నారు. ఇక ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజలు కట్టుకోలేనంత, తట్టుకోలేనంతగా ఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడా లేదు. తల్లిదండ్రులు ధర్నాలు చేసినా, ఫీజలు భారం నుంచి తప్పించడం లేదు. జీవితమంటే చదువులు, మార్కులు, ర్యాంకులే అన్న విధంగా విద్యారంగం తయారయ్యింది. ప్రైవేట్ మాఫియాలో అసలు విద్య గంగలో కలసిపోతోంది. ర్యాకులే విజయానికి కొలమానాలుగా మారాయి. నేటి విద్యావిధానం మార్కులు, ర్యాంకుల చుట్టూనే తిరుగుతోంది. పిల్లల ప్రతిభను ఈ కొలమానంతో కొలవడం దారుణం. ర్యాంకుల వేటలో పిల్లల మానసిక ఒత్తిడిని పెంచుతున్నారు. ఇటీవలి కాలంలో విద్యార్థుల ఆత్మహత్యలు సామాజిక సమస్యగా మారింది. చదివేది, పరీక్షలు రాసేదీ విద్యార్థులైతే, వాటి ఫలితాల కోసం ఎదురు చూసేది, వారి భవితపై అంచనాలు పెంచుకునేది వారి తల్లిదండ్రులు. వారి ర్యాంకులతో వ్యాపారం చేసేది ఆయా విద్యాసంస్థలు. ఈ ఒత్తిళ్ల మధ్య చదువులు, ర్యాంకుల వాతావరణానికి తోడు రకరకాల ఆర్థిక, సామాజిక, వివక్షల వంటి అనేక కారణాలు విద్యార్థుల్లో విపరీతమైన మానసిక సమస్యలను సృష్టిస్తున్నాయి. తల్లిదండ్రుల అంచనాల ను, విద్యాసంస్థల ఒత్తిళ్లను తట్టుకోలేక కుంగుబాటుతో, నిస్సహాయతతో కొందరు బలవంతంగా ప్రాణాలు తీసుకుంటున్నారు. తాజాగా వచ్చిన ఇంటర్ ఫలితాల అనంతరం పదుల్లో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. పరీక్షల్లో ఫెయిలైతే జీవితం ముగిసిపోయినట్లే అన్న భావనలో..ఆత్మహత్యలే శరణ్యమని భావిస్తున్నారు. జీవితంలో చదువు, కెరీర్ ఒక భాగం మాత్రమే. అని వారికి అవగాహన కల్పించడం లేదు. మంచిచెడుల విచక్షణను తెలియజెప్పడం లేదు. ఇంటర్ ఫలితాలు వచ్చాక ఇటీవల తెలంగాణలో ఒక్క రోజులోనే ఏడుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటే, ఎపి లో ముగ్గురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. టెన్త్, ఇంటర్ ఫలితాలొచ్చిన ప్రతిసారీ చిన్నారుల ఆత్మహత్యల




వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. కార్పొరేట్ విద్యా ఫ్యాక్టరీలు ర్యాంకుల కోసం విద్యార్థులను యంత్రాల్లా మార్చుతున్నాయి. పిల్లలపై తల్లిదండ్రుల అంచనాలకు హద్దు లేకుండా పోతోంది. వారి అంచనాలను అందుకోలేక మరొకరితో పోల్చడాన్ని తట్టుకోలేక.. బలవంతంగా ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇవి కేవలం పిల్లల వ్యక్తిగత వైఫల్యాల ఫలితం కాదు. సమాజం, విద్యావ్యవస్థలోని లోపాలను ప్రతిబింబిస్తోంది. సుప్రీంకోర్టు సైతం ఇది వ్యవస్థాగత లోపానికి నిదర్శనం అని వ్యాఖ్యానించిందంటే.. పరిస్థితి తీవ్రత ఎంతగా వుందో అర్థం చేసుకోవచ్చు. పరీక్షల ఒత్తిడిలో వున్న పిల్లలకు కుటుంబ సభ్యుల మద్దతు ఎంతో అవసరం. వారికి మానసిక స్థయిర్యాన్ని ఇవ్వడం ముఖ్యం. మార్కులు, ర్యాంకుల కోసమే పుట్టలేదన్న విషయం పిల్లల్లో నూరిపోయాలి. ఫెయిలైతే మళ్లీ చదువుకునేందుకు అవకాశం ఉంది. అసలు చదువే ఇష్టం లేకపోతే అభిరుచి వున్న మరో రంగంలో సత్తా చాటడానికి విశాల ప్రపంచం ఉంది. తరగతి గదిలో వెనకబడిన వారు జీవితంలో అద్భుతాలు సాధించిన ఘటనలు అనేకం చరిత్రలో వున్నాయి. సచిన్ టెండూల్కర్, ధోనీ వంటి ప్రముఖ క్రికెటర్లు హైస్కూల్ చదువులతోనే సరిపెట్టుకున్నారు. ఇప్పుడు పేరున్న వారంతా అభిరుచి కలిగిన రంగంలో స్వయంకృషితో ఎదిగినవారే. ఇంటర్ పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయనో, పదిలో ఫెయిల్ అయ్యామనో తనువు చాలిస్తే భవిష్యత్‌లో దేశం ఒక గొప్పవ్యక్తిని కోల్పోయినట్టే. మన శ్రమతో కొత్త చరిత్రను లిఖించాలి. ఇవన్నీ ఒక ఎత్తయితే విద్యారంగంలో సంస్కరణలు ముఖ్యం. ర్యాంకుల గోల, ఫీజులు గోల పోయేలా ప్రభుత్వరంగంలో స్కూళ్లను, కాలేజీలను బలోపేతం చేయాలి. ఒకేతరహా విద్య అందరికీ అందేలా చేయాలి. ముఖ్యమంగా ప్రైవేట్ స్కూళ్ల దోపిడీని అరికట్టాలి. లక్షల్లో ఫీజులు వసూళ్ల దందాను ఆపాలి. అలాగే ర్యాంకుల చదవులను ఆపాలి. పలు తరహాల సిలబస్‌లకు బ్రేక్ వేయాలి. ప్రధానంగా ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేసి, టీచర్లను నియమిస్తే..పేదలు కార్పోరేట్ స్కూళ్ల మోజులో పడరు. వాటి వెనకాల పరుగెత్తరు. ఇది గుర్తించి ఉమ్మడి ఎపిలో ప్రభుత్వాలు చర్యలకు ఉపక్రమించాలి.

# అలుపెరుగని నాయకుడు

## అన్నా అంటే నేనున్నా అని పలికే మనసున్న మారాజు

**ఆందోల్ ప్రతినిధి ఏప్రిల్ 22 ప్రజా రిపబ్లిక్ న్యూస్**



కాంగ్రెస్ కార్యకర్త నుండి మున్సిపల్ వైస్ చైర్మన్ వరకు అందరి గుండెల్లో పేరు సంపాదించినటువంటి వ్యక్తి ఎవరు అని అంటే చిట్టిబాబు అని అంటారు.కష్టంలో సుఖంలో ప్రజలకు అండదండగా ఉంటూ లీడర్ అంటే ఇలా ఉండాలి అని పేరు సంపాదించినటువంటి వ్యక్తి ఏ సత్యనారాయణ (చిట్టిబాబు ) దామోదర్ రాజనర్సింహ దగ్గర నుండి రాజకీయ అనుభవం నేర్చుకున్నటువంటి అలాగే రాజకీయాల్లో ముందుకు దూసుకు వెళ్లిన ఏకైక వ్యక్తి చిట్టిబాబు అని చెప్పుకోదల్సిందే. ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులతో ఆందోల్ జోగిపేట మున్సిపల్ అభివృద్ధి లక్ష్యంగా తనదైన శైలిలో ముందుకు సాగడంలో ఎక్కడ ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందిస్తూ సమస్య లేకుండా చూడాల్సిన బాధ్యత నాపై ఉన్నదని భరోసాను కల్పిస్తూ ముందుకు సాగుతున్న వైస్ చైర్మన్ సత్యనారాయణ ( చిట్టిబాబు )

# చప్పగా సాగిన మండల సర్వసభ్య సమావేశం.






**ఓబులవారిపల్లి ఏప్రిల్ 22 రిపబ్లిక్ న్యూస్.**
మండలంలోని ప్రజా సమస్యల పై వాడి వేడిగా సాగవలసిన సర్వసభ్య సమావేశం చప్పగా సాగింది, జరిగిన మూడు నెలల మండల ప్రగతి, అభివృద్ధిపై సమీక్ష నిర్వహించాల్సిన మండల సర్వసభ్య సమావేశం చెప్పగా సాగింది, ఈ సర్వసభ్య సమావేశంలో 16 అజెండాల సమీక్ష నిర్వహించాల్సి ఉండగా సంబంధితశాఖల ప్రజాప్రతినిధులు, అధికారులు అంతంత మాత్రమే హాజరవ్వడం విశేషం, మండలంలో పంచాయతీ సర్పంచ్ల కాలం ముగిసిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల స్థానంలో స్పెషలాఫీసర్లను నియమించడం జరిగినది స్పెషల్ ఆఫీసర్లు నియమించిన తొలి సర్వసభ్య సమావేశంలో ఓబులవారిపల్లి మండలంలో ఏడు మంది స్పెషల్ ఆఫీసర్లు ఉండగా అందులో నలుగురు మాత్రమే సమావేశంలో పాల్గొనడం జరిగినది బుధవారం ఉదయం జరిగిన ఈ సమావేశానికి
మండల అధ్యక్షురాలు చీరల నాగమ్మ అధ్యక్షత వహించగా ఎంపీడీవో ఎం వి ఎన్ రాజేంద్ర ఈ సమావేశం నిర్వహించడం జరిగింది.

ఐసిడిఎస్,ఎన్ఆర్ఈజీఎస్, విద్యుత్ శాఖ, అగ్రికల్చర్, హార్టికల్చర్, వైద్య ఆరోగ్యశాఖ, మండల విద్యాశాఖ,వెలుగు, ఇరిగేషన్ శాఖలకు సంబంధించిన అభివృద్ధి ప్రగతిని సమావేశంలో వివరించారు.

ఇందులో విద్యుత్ శాఖకు సంబంధించిన అధికారి కిరణ్ కుమార్ పీఎం సూర్య ఘర్ ని ప్రతి ఒక్క కుటుంబానికి వినియోగించుకోవాలని తెలియజేసారు ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు ఉచితముగా ఇవ్వడం జరుగుతుందని బ్యాంకుల సహకారంతో సబ్సిడీల విధానం తో ప్రతి కుటుంబానికి ఇవ్వడం జరుగుతుందని ఓబులవారిపల్లి మండలంలో ఎస్బిఐ తప్ప ఇతర బ్యాంకులు సహకరించడం లేదన్నారు . వెలుగు ఏపీఎం మల్లికార్జున రాజు మాట్లాడుతూ పీఎంఈజీపి లోన్లు, ఈనారీలకు శిక్షణ, ఫుడ్ ప్రెస్సింగ్ యూనిట్ల స్థాపన, ఆక్వా కల్చర్ సాగు ద్వారా రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇరిగేషన్ శాఖ జె ఈ శంకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న చెరువు పోరంబోకు భూములను ఆక్రమించుకోవడం జరిగిందని ఇది చట్టరీత్యా నేరమని తెలిపారు. తొందరలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు చెరువు పురంబోకు భూములను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, హార్టికల్చర్ అధికారి భాస్కర్ మాట్లాడుతూ పంట నమోదు కార్యక్రమం జరిగిందని తెలిపారు. అలాగే ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ కూడా జరుగుతున్నదని, దీనిని ప్రతి ఒక్క రైతు వినియోగించుకోవాలన్నారు. చివరగా ఎంపీడీవో రాజేంద్ర మాట్లాడుతూ ప్రస్తుతం వేసవికాలం కావడం వల్ల గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, మండలతాసిల్దార్ యామిని రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ సిద్దేశ్వర రావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రెడ్డి,జడ్పిటిసి లక్ష్మీనరసయ్య, సింగిల్ విండో ప్రెసిడెంట్ కమతం నాగరాజు, వైస్ ఎంపీపీ లు గౌరీ శంకర్, కొమ్మూరు సుమిత్ర సచివాలయాల అధికారి డిప్యూటీ ఎండిఓ కృష్ణ, చిన్నఓరంపాడు ఎంపీటీసీ దుర్గాప్రసాద్, గాజుల ఎంపిటిసి నరసింహులు, పలు శాఖల అధికారులు , ఎంపీటీసీ సభ్యులు పాల్గొనడం జరిగినది.

# గంగమ్మ దేవతను దర్శించుకున్న ప్రభుత్వ విప్అరవ శ్రీధర్.





**ఓబులవారిపల్లి ఏప్రిల్ 22 రిపబ్లిక్ న్యూస్.**



రైల్వే కోడూరు పట్టణం బలిజ వీధిలో జరుగుతున్న గంగమ్మ జాతర శుభ సందర్భంగా గంగమ్మ దేవతను రాష్ట్ర ప్రభుత్వ విప్ రైల్వేకోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు దర్శించుకుని ఆమెకు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం సంప్రదాయాలకు అనుగుణంగా పోతురాజు స్వామివారిని తలపై ఉంచుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. జాతర గ్రామీణ సంస్కృతి, సాంప్రదాయాలకు,ఆచార వ్యవహారాలకు ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలందరూ ఆనందంగా, శాంతియుతంగా జాతరను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి కూటమి నేతలు, ఎన్డీఏ కార్యకర్తలు జనసేన పార్టీ అభిమానులు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పిఠాపురం ఘటనపై సిఎం సీరియస్

## మాజీ ఎమ్మెల్యే వర్మ వ్యవహారంపై అసహనం

## వర్మతో మాట్లాడాలని పల్లాకు బాబు ఆదేశం

**అమరావతి ఏప్రిల్ 22 (రిపబ్లిక్ న్యూస్):**
పిఠాపురంలో జరిగిన ప్రొటోకాల్ అంశంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే వర్మ వ్యవహారంపై ఘాటుగా స్పందించారు. ఈ ఘటనపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ, పార్టీ నేతలు ఐక్యంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ అంశంపై తెలుగుదేశం పార్టీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో సీఎం మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. టీడీపీ నేతలు ప్రొటోకాల్ పేరుతో, ఫ్లెక్సీల్లో ఫొటోల ప్రాధాన్యం కోసం ఘర్షణ పడటం సరికాదని సీఎం వ్యాఖ్యానించారు.

# అంగారకుడిపై జీవం ఆనవాళ్లు?..

## కీలక ఆధారాలు గుర్తించిన క్యూరియాసిటీ రోవర్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 (రిపబ్లిక్ న్యూస్):**
అంగారక గ్రహంపై జీవం ఉనికి గురించి దశాబ్దాలుగా సాగుతున్న అన్వేషణలో నాసాకు చెందిన క్యూరియాసిటీ రోవర్ మరో కీలక ముందడుగు వేసింది. అరుణ గ్రహం ఉపరితలంపై జరిపిన సరికొత్త రసాయన ప్రయోగంలో జీవానికి మూలమైన సేంద్రియ అణువులను (ాతీస్త్రుఅఱఎ వీశీశ్రీవఎబశ్రీవం) గుర్తించింది. భూమి మీద జీవానికి ప్రాథమిక నిర్మాణ ఇటుకలుగా పరిగణించే ఈ రసాయనాల గుర్తింపు, మార్స్ అధ్యయనంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. క్యూరియాసిటీ రోవర్ అంగారకుడి భూమధ్యరేఖకు సమీపంలో ఒకప్పుడు సరస్సుగా ఉండి ఎండిపోయిన ప్రాంతంలో ఈ పరిశోధన జరిపింది. ఇక్కడ ఏడు వేర్వేరు సేంద్రియ సమ్మేళనాలను రోవర్ గుర్తించగా, వాటిలో ఐదింటిని మార్స్‌పై కనుగొనడం ఇదే తొలిసారి. ఈ సేంద్రియ పదార్థాలు పురాతన జీవుల నుంచి వచ్చాయా?ఉల్కల ద్వారా గ్రహానికి చేరాయా? లేక భౌగోళిక ప్రక్రియల వల్ల ఏర్పడ్డాయా? అన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే, ఒకవేళ



అంగారకుడిపై జీవం ఉండి ఉంటే, దానికి సంబంధించిన రసాయన ఆనవాళ్లు ఇప్పటికీ భద్రంగా ఉండే అవకాశం ఉందని ఈ ఆవిష్కరణ సూచిస్తోంది. ఈ ప్రయోగానికి నేతృత్వం వహించిన ఫ్లోరిడా యూనివర్సిటీ ఆస్ట్రోజియాలజిస్ట్ ప్రొఫెసర్ అమీ విలియమ్స్ మాట్లాడుతూ.. "మేము 350 కోట్ల సంవత్సరాల క్రితం అంగారకుడిపై భద్రపరచబడిన సేంద్రియ పదార్థాలను చూస్తున్నామని భావిస్తున్నాం. అయితే ఇది జీవానికి సంబంధించినదేనా? అన్నది ప్రస్తుత సమాచారంతో చెప్పలేం" అని వివరించారు. కొన్ని వందల కోట్ల ఏళ్ల కిందట మార్స్‌పై జీవం వృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉండేదని, కానీ నేడు తీవ్రమైన రేడియేషన్, అతి శీతల పరిస్థితులు ఉన్నాయని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. "ఇంతటి కఠినమైన రేడియేషన్ వాతావరణంలో సేంద్రియ పదార్థాలు మనుగడ సాగించడం నిజంగా ఆశ్చర్యకరం" అని అమీ విలియమ్స్ తెలిపారు.
గుర్తించిన సమ్మేళనాల్లో డీఎన్ఏ నిర్మాణంలో పాలుపంచుకునే నైట్రోజన్ సమ్మేళనం వంటి నిర్మాణం ఒకటి ఉన్నప్పటికీ, అవి కేవలం "ఇటుకలు మాత్రమే, ఇల్లు కాదు" అని ఆమె స్పష్టం చేశారు. ఈ ఆవిష్కరణలతో 2028లో ప్రయోగించనున్న యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన రోసలిండ్ ఫ్రాంక్లిన్ రోవర్‌పై అంచనాలు పెరిగాయి. ఈ రోవర్ ఉపరితలం కింద రెండు మీటర్ల లోతు వరకు డ్రిల్ చేసి, రేడియేషన్ నుంచి మరింత సురక్షితంగా ఉన్న నమూనాలను విశ్లేషించగలదు.

# నంద్యాలలో జన ఔషధీ మెడికల్ స్టోర్ ప్రారంభం

**పేదలకు తక్కువ ధరల్లో నాణ్యమైన మందుల అందుబాటు**

**రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సేవల విస్తరణకు నూతన అడుగు**

**మంత్రి ఫరూక్, జిల్లా కలెక్టర్, ఎంపీ బైరెడ్డి శబరి చేతుల మీదుగా ప్రారంభం**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి కీలక పాత్ర**

**కార్పొరేట్ సంస్థల సహకారంతో ఏర్పాటైన మెడికల్ స్టోర్**






**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 22 రిపబ్లిక్ న్యూస్**
స్వచ్ఛమైన, నాణ్యమైన మందులు తక్కువ ధరలకు అందించడమే జన ఔషధీ లక్ష్యమని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. బుధవారం నంద్యాల ప్రభుత్వాసుపత్రి ఆవరణలో జేఎస్డబ్ల్యూ, రాంకో, రేన్ సిమెంట్ కంపెనీల సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీ మెడికల్ స్టోర్‌ను మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రెడ్ క్రాస్ జిల్లా ప్రెసిడెంట్ మరియు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి ప్రజలకు అత్యంత తక్కువ ధరల్లో నాణ్యమైన మందులు అందించాలనే లక్ష్యంతో ఈ జన ఔషధీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశంలో తీర్మానం చేసి ఈ మెడికల్ షాప్‌ను రెడ్ క్రాస్ సంస్థకు కేటాయించినట్లు చెప్పారు. ప్రజలకు అవసరమైన అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచి, సేవలను విస్తృతం చేయాలని రెడ్ క్రాస్ ప్రతినిధులను సూచించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, నంద్యాల జిల్లాలో తక్కువ వ్యవధిలోనే బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఏర్పాటు చేయడంతో పాటు, "మీ ఇంటికి మీ డాక్టర్" వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అదే విధంగా ఇప్పుడు పేద ప్రజలకు నాణ్యమైన మందులు తక్కువ ధరల్లో అందించేందుకు జన ఔషధీ మెడికల్ స్టోర్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజలు ఈ సదుపాయాన్ని విస్తృతంగా వినియోగించుకోవాలని ఆమె కోరారు. పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ, ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన జన ఔషధీ పథకం ద్వారా నాణ్యమైన మందులు తక్కువ ధరలకు అందుబాటులోకి రావడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. నంద్యాలలో ఈ కేంద్రం ఏర్పాటు కావడానికి మంత్రి, జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ ప్రతినిధుల సమిష్టి కృషి కారణమని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త గోళ్ళ సుదర్శనం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చేపట్టనున్న సంక్షేమ కార్యక్రమాల కోసం రూ.1 లక్ష విరాళం అందజేశారు. జేఎస్డబ్ల్యూ సిమెంట్ కంపెనీ రూ.3,21,779 (మందులు మరియు పరికరాల కోసం), రాంకో సిమెంట్ రూ.3 లక్షలు (భవనం మరమ్మతులు, మౌలిక సదుపాయాల కోసం), రేన్ సిమెంట్ రూ.1 లక్ష, జిల్లా కలెక్టర్ కార్యాలయం రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా సహకరించిన సంస్థలు, ప్రతినిధులను ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో సహకరించిన జేఎస్డబ్ల్యూ సిమెంట్ కంపెనీ ప్రతినిధి గంగాధర్ కురుప్, రాంకో సిమెంట్ కంపెనీ ప్రతినిధి శోభన్ బాబు, రేన్ సిమెంట్ ప్రతినిధి ఆనంద్ భాస్కర్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, సెక్రటరీ వజ్రాల శ్రీకాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ మమతా రెడ్డి, ట్రెజరర్ నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోలీసు శాఖ ప్రతిష్టను పెంచేలా విధులు నిర్వహించండి

**హోంగార్డ్స్ సంక్షేమానికి అధిక ప్రాధాన్యత -కమాండెంట్ మహేష్ కుమార్**



**నంద్యాల క్రైం, ఏప్రిల్ 22, (రిపబ్లిక్ న్యూస్):**
సదరన్ రీజియన్ కమాండెంట్ మహేష్ కుమార్, డిఎస్పీ, హెచ్.జిఎస్ ప్రసాద్ విసిటింగ్ ప్రోగ్రాం నిమిత్తం బుధవారం నంద్యాల జిల్లా హోంగార్డ్స్ యూనిట్ కు రావడం జరిగింది. కమాండంట్ హోంగార్డ్స్ పరేడ్ ను పరిశీంచడం జరిగింది.



తరువాత దర్బార్ లో హోంగార్డ్స్ గురించి మాట్లాడుతూ హోంగార్డ్స్ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూనే మెరుగైన సేవలు అందించాలి. పోలీసు వ్యవస్థలో హోంగార్డుల సేవలు అత్యంత కీలకమని, విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ శాఖ ప్రతిష్టను పెంచేలా పని చేయాలని సదరన్ రీజియన్ హోంగార్డ్స్ కమాండెంట్ ఎం. మహేష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హోంగార్డు కమాండెంట్ హోంగార్డుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. సిబ్బంది పనితీరును తనిఖీ చేశారు. మీరు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజానికి సమర్థవంతంగా సేవ చేయగలరన్నారు. అలాగే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, ప్రయాణాల్లో జాగ్రత్తలు వహిస్తూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్ వ్యక్తి గత ఇన్స్యూరెన్స్ లు కలిగి ఉండాలని సూచించారు. అనంతరం నిర్వహించిన 'దర్బార్'లో హోంగార్డులు తమ సమస్యలను కమాండెంట్ దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ.. సమస్యలను జిల్లా ఎస్పీ గారి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే హోంగార్డ్స్ కు సంబదించిన వెల్ఫేర్ స్కీమ్స్ గురించి తెలియచేయడశీ జరిగింది. ఈ కార్యక్రమం లో హోంగార్డు డిఎస్పీ శ్రీ ప్రసాద్, హోంగార్డ్స్ ఇంచార్జ్ ఆర్ఐ, విజయ్ నరసింహులు ఆర్ ఎస్సై ఉమామహేశ్వర రెడ్డి హోంగార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి అందరూ భాగస్వాములు కావాలి

**యువతను మాదకద్రవ్యాల నుంచి కాపాడటం ప్రధాన లక్ష్యం**

**డ్రగ్స్ సరఫరాదారులపై కఠిన చర్యలు తప్పవు**

**పాఠశాలలు, కళాశాలల్లో డ్రగ్స్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు**

**డ్రగ్స్ అలవాటు జీవితం పతన దిశగా నడిపిస్తుంది**

**యువత కష్టపడి చదివి సమాజానికి ఆదర్శంగా నిలవాలి**

**డ్రగ్స్ ఫిర్యాదులకు 1902, 1972 టోల్ ఫ్రీ నంబర్లు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**







**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 22 (రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో మాదక ద్రవ్యాల నియంత్రణపై నిర్వహించిన సమావేశంలో, జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షొరాణ్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు బానిసలుగా మారకుండా కాపాడటం అత్యంత అవసరమన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు మరియు సామాజిక దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. డ్రగ్స్ సరఫరా, విక్రయాల్లో పాల్గొనే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనిస్తూ, వారు చెడు అలవాట్లకు లోనుకాకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమాజం మొత్తం కలిసి పనిచేసినప్పుడే డ్రగ్స్ సమస్యను నిర్మూలించగలమని ఆమె స్పష్టం చేశారు.

### డ్రగ్స్ ప్రభావం - హెచ్చరిక

డ్రగ్స్ అలవాటు వ్యక్తిని క్రమంగా పతన దిశగా నడిపిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. తాత్కాలిక ఆనందం కోసం ప్రారంభమయ్యే ఈ అలవాటు, ఆర్థిక మరియు నైతిక విలువలను దెబ్బతీస్తుందన్నారు. స్నేహితుల ప్రభావంతో మరింత మందిని ఈ దుష్ప్రవర్తనలోకి లాగడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

### కుటుంబాలపై ప్రభావం

డ్రగ్స్‌కు బానిసైన వారివల్ల కుటుంబాలు తీవ్రంగా దెబ్బతింటాయని కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులు మానసికంగా కుంగిపోతూ, చివరకు పిల్లలను పునరావాస కేంద్రాలకు తరలించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.

### యువతకు సందేశం

విద్యార్థులు కష్టపడి చదివి, తల్లిదండ్రులు మరియు గురువులకు గర్వకారణంగా నిలవాలని సూచించారు. సమాజానికి ఉపయోగపడే విధంగా జీవిస్తూ, దేశ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

### ఫిర్యాదు & సహాయం

డ్రగ్స్ వినియోగం లేదా విక్రయాలపై సమాచారం ఉన్నవారు వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. ఇందుకోసం 1902 మరియు టోల్ ఫ్రీ నంబర్ 1972 అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఫిర్యాదు చేసిన వారికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు.

### ఆరోగ్యంపై దుష్ప్రభావాలు

డ్రగ్స్ వాడకం వల్ల మెదడు, గుండె, కాలేయం, కిడ్నీలు తీవ్రంగా దెబ్బతింటాయని తెలిపారు. నాడీ వ్యవస్థకు నష్టం కలగడంతో పాటు రక్తపోటు పెరగడం, దంత సమస్యలు వంటి అనారోగ్యాలు తలెత్తుతాయని వివరించారు.

### జాగ్రత్తలు

యువత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ మాట్లాడుతూ, డ్రగ్స్ సమస్య సమాజం మొత్తం బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఎక్కడైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మద్యం, ధూమపానం, అధిక మొబైల్ వినియోగం వంటి వ్యసనాలనూ నివారించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యాసంస్థలు తమ పరిధిలో ఇలాంటి కార్యకలాపాలను గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా కోరారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని, ఈ అవగాహన సందేశాన్ని సమాజంలో విస్తృతంగా వ్యాప్తి చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. అంతకుముందు ఎలైట్ ఆంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ ఎన్ఫోర్స్మెంట్ ఈగల్ బృందం ఆధ్వర్యంలో డ్రగ్స్ నియంత్రణపై అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ప్రభుత్వ సర్వజన వైద్యశాల నుండి కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలు వరకు నిర్వహించబడింది. ఈ ర్యాలీలో కలెక్టర్, ఎస్పీలతో పాటు నంద్యాల సబ్‌డివిజన్ ఏఎస్పీ ఎం. జావళి ఆల్ఫోన్స్, ఈగల్ బృందం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా రిపబ్లిక్ న్యూస్ కు స్పందించిన బ్యాంక్ అధికారులు

**రంగాపురంలో ఏటీఎం బంద్ అనే వార్తకు స్పందించిన బ్యాంక్ అధికారులు**

**- యధావిధిగా పనిచేస్తున్న ఏటీఎం**




**బేతంచెర్ల ప్రతినిధి,ఏప్రిల్ 22,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బేతంచర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామం లోని ఏటీఎం బంద్ అనే వార్త మంగళవారం ప్రజా రిపబ్లిక్ న్యూస్ దినపత్రికలో ప్రచురించగా, అందుకు బ్యాంకు అధికారులు స్పందించి ఏటీఎంలో నగదు ఉంచి , యధావిధిగా పనిచేసే విధంగా బుధవారం చర్యలు చేపట్టారు. అందుకు గ్రామస్తులు ప్రజా రిపబ్లిక్ న్యూస్ దినపత్రిక యాజమాన్యానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.






# రైతు బజార్‌పై జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**రైతులతో ముఖాముఖిడ ధరలు, వసతులపై వివరాల సేకరణ**

**స్వయంగా కూరగాయల కొనుగోలు చేసిన కలెక్టర్**

**మార్కెట్‌లో అపరిశుభ్రతపై అసంతృప్తి**





**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 22 (రిపబ్లిక్ న్యూస్):**
లిజిల్లాలో రైతులకు మెరుగైన మార్కెట్ సదుపాయాలు కల్పించడం, వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలు అందుబాటులో ఉంచడం లక్ష్యంగా నిర్దేశించుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మార్కెటింగ్ ఏడి, ఎస్టేట్ అధికారులను ఆదేశించారు. బుధవారం టెక్కె మార్కెట్ యార్డ్‌లోని రైతు బజార్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మార్కెట్‌లోని వివిధ దుకాణాలను పరిశీలించి, అక్కడి శుభ్రత, నిర్వహణ తీరును సమీక్షించారు. రైతులతో నేరుగా ముఖాముఖి మాట్లాడుతూ కూరగాయల ధరలు, అమ్మకాల పరిస్థితి, వారికి అందుతున్న వసతులు, ఎదురవుతున్న ఇబ్బందులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు తెలిపిన సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, వినియోగదారులతో కూడా మాట్లాడి ధరలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజల అవసరాలు, రైతుల ప్రయోజనాలను సమన్వయం చేసే విధంగా రైతు బజార్ నిర్వహణ ఉండాలని కలెక్టర్ సూచించారు. తన పర్యటనలో భాగంగా కలెక్టర్ స్వయంగా కూరగాయలు కొనుగోలు చేసి, ధరలు మరియు నాణ్యతను పరిశీలించారు. మార్కెట్ యార్డ్‌లో కొన్ని ప్రాంతాల్లో కనిపించిన అపరిశుభ్రత, షాపుల నిర్వహణలో లోపాలపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ వారం రోజుల్లోగా మార్కెట్‌లోని అన్ని సమస్యలను పరిష్కరించి, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతు బజార్‌లో పారిశుధ్యం, తాగునీటి సదుపాయం, చెత్త నిర్వహణ, సరైన ధరల ప్రదర్శన వంటి అంశాల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు మరియు వినియోగదారుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. జిల్లాలో రైతు బజార్‌లను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామని, ప్రజలు కూడా శుభ్రత పాటించడంలో సహకరించాలని కలెక్టర్ కోరారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com